
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 17, నవంబర్ 2024 | 16 పేజీలు

## ధరణి పైలెట్ ప్రాజెక్ట్ పరిశీలించిన కలెక్టర్



16లో..




# నిద్రపోతున్న నిఘా

- రెచ్చిపోతున్న పీడీఎస్ బియ్యం మాఫియా
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం
- అడ్రస్సులేని టాస్క్‌ఫోర్స్
- రాజమార్గంలో సరిహద్దులు దాటుతున్న పీడీఎస్ బియ్యం

భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమమార్గంలో తరలించే ఏజెంట్ల మాఫియా రెచ్చిపోతుంది. ప్రజల అవసరాల, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రతి నెల మొదటివారంలో బియ్యాన్ని దొడ్డిదారిన మిల్లర్లకు ఎగుమతి చేసే మాఫియా తమ ఏజెంట్లను గ్రామాల నుంచి బియ్యాన్ని సేకరిస్తూ అధికారుల కళ్ళుకప్పి యద్దేశ్యగా బ్లాక్‌మార్కెట్‌లకు రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో రాజాపేట, బొమ్మలరామారం, గుండాల, వలిగొండ, చౌటుప్పల్, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), రామన్నపేట మండలాల నుంచి పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న మాఫియా బృందం అధికారుల కన్నుసన్నల్లోనే నిబంధనలకు విరుద్ధంగా పేదల కడుపు నింపాల్సిన పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడంతో పాటు కోళ్ల ఫారాలకు రేషన్ మిల్లులకు అమ్ముతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

వివరాలు 2 పేజీలో...

## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా పెట్టాలి



16 లో..

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ,నవంబర్ 16 ప్రభాత వార్త:

యువత, విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మినీ మీటింగ్ హాల్ లో గంజాయిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని, గంజాయి మీద దృష్టి పెట్టి, యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా...



2 లో..

## ఫీజు రాయితీకి అడ్డుగా మారిన నిబంధన

- తుది గడువు ఈనెల 28
- రూ. లక్ష లోపు ఆదాయ సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు
- నిబంధన ఎత్తివేతకు డిమాండ్
- అయోమయంలో విద్యార్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట : పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ఫీజు తేదీలను ప్రభుత్వము ప్రకటించింది. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 28లోపు చెల్లించాల్సి ఉంది. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు వార్షిక ఫీజు రాయితీని ప్రభుత్వము గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము విధించిన నిబంధన విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.ఫీజు రాయితీ పొందటానికి విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంత వాసులకు 20వేల రూపాయలు, పట్టణ ప్రాంతం వారికి 25000 వార్షిక ఆదాయం ఉండాలని ప్రభుత్వము నిబంధన విధించింది.

# ఫీజు రాయితీకి అడ్డుగా మారిన నిబంధన

మొదటి పేజీ తరువాయి

ఈ నిబంధన ఫీజు రాయితీకి అడ్డుగోడగా మారింది. ఒకవైపు విద్యార్థుల తల్లిదండ్రులు మరోవైపు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు. లక్ష రూపాయల లోపు వార్షిక ఆదాయం తక్కువగా సర్టిఫికెట్ రెవెన్యూ అధికారులు జారీ చేయడం లేదు. 20 , 25 వేల రూపాయలకు వార్షిక ఆదాయం సర్టిఫికెట్ ఇవ్వడము అధికారులకు సాధ్యపడటం లేదు. నిబంధనలు వర్తించవంటున్నారు. లక్షలోపు వార్షిక ఆదాయం సర్టిఫికెట్ ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించడంతో పేద విద్యార్థులు ఫీజు రాయితీని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రాయితీకి ఇవే నిబంధనలు వర్తించడంతో పేద విద్యార్థులు ఫీజు రాయితీ పొందే అవకాశం లేకుండా పోతుంది. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 225 ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలు 125 ఉన్నాయి. మొత్తంగా 350 పాఠశాలల్లో సుమారు 23,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈనెల 28పరీక్ష ఫీజు అపరాధ రుసుము లేకుండా చెల్లించేందుకు అవకాశం కల్పించారు. 125 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 50 రూపాయల ఫైన్ తో డిసెంబర్ 10 వరకు, 200 రూపాయలు ఫైన్ తో డిసెంబర్ 19 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. 500 రూపాయలు ఫైన్ తో డిసెంబర్ 30 వరకు చెల్లించవచ్చు. ఫీజు రాయితీ విషయంలో అధికారులు మాత్రం మాట్లాడటం లేదు. నిబంధన విషయంలో ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. పరీక్ష ఫీజు మాత్రం 125 రూపాయలు మాత్రమే చెల్లించాలని అధికంగా ఫీజు వసూలు చేస్తే ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్ష ఫీజు ఎక్కువగా వసూలు చేయరు. ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం ఎక్కువగా ఫీజులు వసూలు చేయడము సర్వసాధారణం. ఈ క్రమంలో తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా రెవెన్యూ అధికారులు కుటుంబ సర్వేలో నిమగ్నమయ్యారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే జాప్యం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ఎక్కువ మొత్తంలో పరీక్ష ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విషయంలో తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాగా ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఒకవైపు అధికారులు మరోవైపు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈనెల నాల్గవ తేదీ నుండి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతము సాయంత్రం ఒక గంట సేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. జనవరిలో రెండు పూటలా ప్రత్యేక తరగతులు నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం జిల్లాను పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ముందు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు. సిలబస్ పూర్తి చేసే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తిగా వించి రివిజన్ చేయనున్నారు. ఈ లోపు విద్యార్థులకు పలు టెస్టులు నిర్వహిస్తూ వారి విజ్ఞానాన్ని పరిశీలించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు వస్తేనే విద్యార్థుల సంఖ్య పెరిగి పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ఒకవైపు అధికారులు మరోవైపు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేస్తున్నారు.

# నిద్రపోతున్న నిఘా

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా ఉమ్మడి జిల్లా నుంచే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్‌బియ్యాన్ని పేదల దరికి చేర్చకుండా బ్లాక్ మార్కెట్‌లకు తరలిస్తే పీడీ యాక్ట్‌ను నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలోని అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడంతో లక్షల రూపాయల విలువ చేసే ప్రజాపంపిణీ బియ్యం పక్కదారి పడుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 10.7లక్షల రేషన్‌కార్డులు ఉండగా 29.84 యూనిట్లకు ప్రతి నెల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్‌బియ్యం సరఫరా చేస్తున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,841 రేషన్‌కార్డుల ద్వారా రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతున్నట్లు తెలుస్తుంది.

ఇదిలా ఉండగా ... జిల్లాలో నిత్యం ఏదో ఒక చోట రేషన్‌షాపుల ద్వారా బియ్యాన్ని దొడ్డిదారిన సేకరించి బ్లాక్‌మార్కెట్‌లకు తరలిస్తూ పట్టుబడుతున్న మచ్చుకు కొన్ని సంఘటనలు చోటుచేసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం బియ్యాన్ని తరలించే మాఫియా అధికారుల కళ్ళుడుటనే ప్రజల నుంచి ప్రతి నెల సేకరించి మిల్లులకు ఎగుమతి చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా వాటిపై ఉక్కుపాదం మోపాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడపా, దడపాగా దాడులు చేసి మొక్కుబడిగా కేసులు నమోదు చేసుకుంటున్నారే తప్ప ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తున్న వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా కొరడా ఝులిపించాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్రలలో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలువ నీడ లేని నిరుపేదల కడుపులు నింపాల్సిన ప్రజా పంపిణీ బియ్యాన్ని పక్కదారి మళ్లించకుండా అందుకు బాధ్యులైన వ్యక్తులపై ఏ మేరకు ఉక్కుపాదం మోపుతారో వేచిచూడాల్సిందే.

# ఏబిసిడి వర్గీకరణ సాధించేదాకా పోరాటం ఆగదు

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**


ఏ బి సి డి వర్గీకరణ సాధించేదాకా పోరాటం ఆగదని సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెడిదల రవి అన్నారు. హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో శనివారం జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మార్ పిఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో పెడిదల రవి మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు వచ్చినా వర్గీకరణ సాధించి తీరు తామని అన్నారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్ యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 29న హైదరాబాద్‌లో జరగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు కు అధిక సంఖ్యలో మాదిగ సోదరులు పాల్గొని పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎ బి సి డి వర్గీకరణ డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ సూ ర్యాపేట జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ ఈనెల 20వ తేది కోదాడ నియోజకవర్గం నుండి ప్రారంభవుతుందని నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మండల అధ్యక్షులు, గ్రామ క మిటి అధ్యక్షులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావూరి విజయ భాస్కర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రికంటి అంబేద్కర్ మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి పిడమర్తి నారాయణ మాదిగ, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రె సిడెంట్



మేళ్లచెరువు ముక్కంటి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య మాదిగ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ పెద్దపంగ కాటమయ్య మాదిగ, హుజూర్ నగర్ టౌన్ అధ్యక్షులు రెడపంగు రాము మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి కష్టాల సైదులు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కష్టాల రవీందర్ మాదిగ, జిల్లా నాయకు లు ఎంపంగు గురుస్వామి మాదిగ, నేరేడుచర్ల మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ, చిలక బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధనే లక్ష్యాలను సాధిస్తుంది

**- చైతన్య పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి యల్లారెడ్డి**



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

విద్యార్థులు నిరంతర సాధన చేసి చదువులో రాణిస్తూనే లక్ష్యాలను సాధించవచ్చని చైతన్య పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి యల్లారెడ్డి అన్నారు. శనివారం పాఠశా లలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, కలెక్టర్‌గా, ఎంఈవో, డీఈవో, పోలీస్ అధికారులుగా, అల్లూరి సీతారామరాజుగా వేషధారణలతో అలరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని మేరెడ్డి యల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అలంకరణ కోసం ఈ దుస్తులు వేసుకున్న వి కాకుండా గొప్ప గొప్ప నేతల, జిల్లా, రాష్ట్ర అధికారుల గురించి తెలుసుకొని రాణించాలన్నారు. చిన్ననాటి నుంచి ఉన్నతమైన ఆలోచనలతో, సాధనతో ముందు కు వెళితే విజయం చేరువవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారెడ్డి ప్రతాప్‌రెడ్డి, శరత్, ఆనంద్, హుస్సేన్‌మియా, మనోహర్, శ్రావణి, ర మాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండపై మరిన్ని పరిశోధనలు రావాలి..

**మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి..**

**ఘనంగా నల్గొండ సమగ్ర స్వరూపం ఆవిష్కరణ**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తు ను అభినందించారు. నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ సభలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య సాగి కమలాకర శర్మ, సంయుక్త సంచాలకులు సమాచార ప్రజా సంబంధాల శాఖ కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఇది 20వ జిల్లా అని అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈరోజు కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్,, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్,పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా.సాగర్ల సత్తయ్యలు అతిథులుగా హాజరయ్యారు. సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు. సారస్వత పరిషద్ 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. నల్గొండ జిల్లా 20 వ ప్రచురణ. మరి కొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తెలిపారు.దాదాపు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంథంలో నల్లగొండ జిల్లాకు సంబంధించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య,కళ,సాహితీ,రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై 45 మంది ప్రముఖులు రాసిన వివిధ వ్యాసాలున్నాయి. శాసనాల శాస్త్రి గా పేరొందిన బి.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం అనంతరం సమగ్ర రూపంలో తిరిగి తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వేలు బడిందని వెంకటరమణ అన్నారు .

# విద్యుత్‌కు అంతరాయం

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని ఫీడర్- 1 పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు పట్టణంలో కోదాడ రోడ్డు పరిధిలో 8గం. నుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ రాంప్రసాద్ శనివారం తెలిపారు. కోదాడ రోడ్డులోని దద్దనాలచెరువు, మల్లన్ననగర్, టీచర్స్ కాలనీ, కొత్త బస్టాండ్ ప్రాంతం, ఎన్‌జీవోస్ కాలనీతోపాటు, సాయిబాబా థియేటర్ రోడ్డు, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మెరుగైన విద్యుత్ సేవల కోసం జరుగుతున్న పనులకు వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందితో సహకరించాలని కోరారు.

# కుక్కల బెడద తో ప్రజలకు తప్పని తిప్పలు

## పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు




**హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, నవంబర్ 16.** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల సమయంలో మార్కెట్ యార్డు వద్ద సీతారాంనగర్ కు చెందిన రిటైర్డ్ ఫైర్ కానిస్టేబుల్ గుండ్ల శాంతయ్యపై కుక్క దాడి చేసి కాలును కొరికి గాయపరిచింది. బాధితుడు కాంతయ్య తెలిపిన వివరాల తన నివాస గృహం మార్కెట్ యార్డ్ బజార్ నుండి మిర్యాలగూడ వెళ్లే మెయిన్ రోడ్ కు వస్తుండగా కుక్క ఒక్కసారిగా మీదకు దాడిచేసి కరిచి గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.సీతారాం నగర్ వీధిలో కుక్కల బెడద విపరీతంగా ఉందని మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుని కుక్కలను నివారించాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వీధుల్లో విచ్చలవిడిగా వీధి కుక్కలు సంచరిస్తూ మనుషుల మీదకు దూకి గాయపరుచున్న సంఘటనలు ఇటీవల ఎన్నో జరిగాయి.. మున్సిపాలిటి లోని అన్ని వార్డుల్లో ప్రజలు కుక్కలను చూస్తే చాలు గజగజ వణికి రోడ్డుమీదకు రావాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఆ అవార్డులో ఉన్న స్కూలుకు వెళ్లే పిల్లలు కుక్కల భయంతో పాఠశాలలకు వెళ్లాలంటే భయం భయంగా ఉందని పేర్కొంటు న్నారు. ఈ విషయంలో ఆయా వార్డులోని ప్రజలు స్థానిక కౌన్సిలర్లకు అధికారులకు తెలియ జేసిన సమస్యను పట్టించుకోవడంలేదని వాపో తున్నారు. అధికారులు ఇప్పటి కైనా చర్యలు తీసుకొని కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరు తున్నారు.

## నేడు కరెంటు బందు

**నిడమనూరు నవంబర్16 ప్రభాతవార్త**

నిడమనూరు మండలంలో నేడు ఆదివారం రోజున తేదీ17112024 రోజున ఉదయం9.00 గంటల నుండి మధ్యాహ్నం1200 గంటల వరకు33/11జు నిడమనూర్ సబ్ స్టేషన్ లో 11/జు నిడమనూరు వాటర్ వర్క్ ఫీడర్ నందు ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు సప్లై నిలిపి వేస్తున్నట్లు నిడమనూరు ఏఈ పి జానయ్య తెలిపారు. నిడమనూర్, నరసింహుల గూడెం, శాఖాపురం గ్రామాల గృహ, వాణిజ్య పరిశ్రమల మరియు వ్యవసాయ వినియోగదారుల, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించాలని తెలిపారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### పిసిసి కార్యదర్శి కొండేటి మల్లయ్య



**హాలియా ప్రభాతవార్త నవంబర్ 16** నవంబర్ 23న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించేమాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిసిసి కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు హాలియాలో శనివారం జరిగిన మాదిగల సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు మేధావులు మహిళలు యువ కులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశానికి లాయర్ నాగారం అంజయ్య ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు చిన్న శ్రీరాములు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల సైదులు ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు మాజీ ఎంపీపీ వెంకన్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులగననకు సంపూర్ణ మద్దతు

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 16:**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులగననకు, ఎస్సీ వర్గీకరణకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అనుముల మండల అధ్యక్షులు మామిడి రవి శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిజర్వేషన్ల అమలు దగ్గర నుంచి ఒక సామాజిక వర్గం మాత్రమే అన్ని రంగాలలో లబ్ది పొందింది కనుక ఎస్సీ వర్గీకరణ అనే డిమాండ్ సామాజిక న్యాయంగా ఉండాలి అంటే మాదిగలకు ,11 రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా అన్ని ఉపకులాలను లెక్కించి ఎవరి జనాభా ఎంతో వారికంత వాటా ఇవ్వాలన్నారు. ఎక్కువ శాతం మాదిగలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి సామాజిక న్యాయం చేయాలని ఎ వర్గీకరణ అనేది న్యాయమైన డిమాండ్ అని ఎస్సీ వర్గీకరణ డిమాండ్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

### రూ.1.30 లక్ష మేర నష్టం



**కట్టంగూర్, నవంబర్ 16, ప్రభాతవార్త** విద్యుదాఘాతంతో గేదే మృతిచెందిన సంఘటన మండలంలోని వరద గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి రైతు నవిలి లక్ష్మీవెంకట్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం రోజువారీగా మేత మేసేందుకు వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తాకడంతో విద్యుదా ఘాతానికి గు గుర్తై గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాధితురాలు నవిలి లక్ష్మీ వెంకట్ రెడ్డి లబోదిబో మంటూ విలపించింది. రూ.1.30 లక్షల విలువైన గేదే ట్రాన్స్ ఫార్మర్ వల్ల వచ్చిన విద్యుదాఘాతంతో మృతి చెందిందని, గేదెలే ఆధారంగా జీవిస్తున్న తమకు గేదె మృతితో తీవ్రంగా నష్టపోయామని, తమకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ శనివారం మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పోరాడుతాం

### బీఆరెస్ నాయకులు నలగాటి ప్రసన్నారాజ్



**రామన్నపేట, నవంబరు16 ప్రభాతవార్త** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చిన పాపాన పోలేదని బి.ఆరెస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నారాజ్ ఆరోపించారు. మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు 2లక్షల రుణమాఫీ, మహిళలకు 2500 భరోసా, ఆసారా పింఛన్లను 4000వేలకు పెంపు, కళ్యాణలక్ష్మి, నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి ప్రజలకు నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. మూసీ సుందరీకరణ పేరుతో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లతో పేద ప్రజల ఇండ్లు కూల్చి వేయడం దారుణమన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఎలాంటి డి.పి.ఆర్ లేకుండానే ఇష్టానుసారంగా 1,50,000 కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కార్పోరేట్ శక్తులకు అప్పగించడం కోసమే మూసీ సుందరీకరణ పనులు నిర్వహనమని విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పాలన చేస్తుందని, హామీలు ఇవ్వడమే కానీ ప్రభుత్వం ఆచరణలో విఫలం చెందిందని, వ్యక్తిగత దూషణలతో ప్రభుత్వ కాలం వెళ్లదీస్తుందని పేర్కొన్నారు. బి.ఆరెస్ మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, సుందరీకరణ పేరుతో 1,50,000కోట్ల రూపాయల దుర్వినియోగం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుబడి ఉందన్నారు. మండలంలో కాలుష్యకారక సిమెంటు కంపెనీ ఏర్పడితే ప్రజలు జీవచ్ఛవంగా మారే ప్రమాదముందని తెలిపారు. ప్రజలకు వ్యతిరేఖంగా పాలన చేస్తే ఏ ప్రభుత్వానికైనా అధోగతి పడుతుందని, చిత్తశుద్ది లేక దైవర్ట్ పాలసీ ప్రభుత్వం అవలంభిస్తుందని, కే.సీ.ఆర్, కే.టీ.ఆర్‌పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.

## నేరాలు-దారుణాలు

## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**తుంగతుర్తి నవంబర్ 16. ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడి ఎస్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ వాహనంలో తరలిస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై ఆర్ క్రాంతికుమార్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి జిల్లా లోని భువనగిరి మండలం పచ్చర్ల బోర్డు తండా కు చెందిన బాలోతు భాను. యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండాకు చెందిన దేరావత్ భరత్ ఇద్దరు కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తక్కువ ధరకు పిడి ఎస్ బియ్యాన్ని కొని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కోళ్ల ఫారాల వారికి అధికారలకు అమ్ముతున్నారని తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా రేషన్ బియ్యాన్ని దొంగతనంగా అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు

## సైకో చేతిలో రఘునాథపురం రైతు యాదగిరిని హత్య

**రాజాపేట, నవంబర్ 16 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథ పురం గ్రామానికి చెందిన రైతు మజ్జిగ యాదగిరి(65) ను అదే గ్రామానికి చెందిన సైకోగా పిలవబడే వడ్లకొండ నాగరాజు శనివారం ఉదయం రాజు కర్రతో చితకబాది హత్య చేశాడు. వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టాడు. దీంతో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్, రూరల్ సిఐ కొండలరావు, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ చేరుకున్నారు. పరారీలో ఉన్న నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలం వద్ద రఘునాథపురం, పరిసర గ్రామ ప్రజలు తండోపతండాలుగా చేరుకున్నారు. నాగరాజు కర్రతో తిరుగుతున్నాడు అంటూ ఇటీవల గ్రామస్తులు పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశారు.

## బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**నిడమనూరు నవంబర్ 16 ప్రభాత వార్త**



నిడమూరు మండలం బంకాపురం పొలాల మధ్యలో ఎలమర్తి గోపాల్ రావు బావిలో సుమారు 45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి బావిలో పడి చనిపోయి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు బ్లూ మరియు పింక్ కలర్ టీ షర్టు మరియు ధరించి ఉన్నట్లు తెలిపారు సుమారు నాలుగు రోజులు అయి ఉంటుందని సమాచారం తెలుసుకున్న బంకాపురం సెక్రటరీ శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ ఓ పి శరత్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని ప్రాజెక్ట్ నగర్, రాఘవ పట్నం, గ్రామాలలో నిర్వ హిస్తున్న ఎంపీ ఓ శరత్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన గడువు లోపు సర్వేను పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి పొర పాట్లు జరగకుండా సర్వేను పూర్తి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ నగర్ గ్రామ కార్యదర్శి అల్లం సరోజన, ఎనుమరేటర్ జి విజేందర్, జె అరుణ్ కుమార్, రాఘవపట్నం ఎనుమరేటర్ ప్రహరిక, తదితరులు ఉన్నారు.

# అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించాలి

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ నవంబర్ 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటే రాష్ట్ర మంత్రులు రైతులను పట్టించుకోకుండా, పక్క రాష్ట్రాలకు వెళ్లి ప్రగల్భాలు పలుకుతూ, జల్సాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో పంట పొలాల వద్ద రైతులను ధాన్యం కొనుగోలు విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి దొడ్డు వడ్ల కూడా 500 బోనస్ ప్రకటించి రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలకు వెళ్లి ఇక్క డనెరవేర్చని హామీలను నెరవేర్చినట్టుగా ప్రచారాలకు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తూ ఎన్నికల ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మళ్ళీ 2014 కి ముందున్న తెలంగాణని గుర్తుచేస్తున్నారని ప్రజల గోసలు తీర్చడానికి కెసిఆర్ మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి రైతులకు ప్రకటించిన 500 బోనస్, మద్దతు



ధర ఇస్తూ ప్రతీ గింజను కొనుగోలు చేసి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికైనా సిద్దమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంగరి లక్ష్మీనారాయణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,షేక్ ఉద్దండు, వేమూరి వరదారావు, అన్నెం వెంకట్ రెడ్డి,బెల్లంకొండ బ్రహ్మం, ముత్త వరపు రమేష్,దొంతగాని అప్పారావు, అంజిరెడ్డి, చంద్యా,వీరు,జిల్లా బోసు, కంబాల జగ్గయ్య, ముడియాల వెంకట్ రెడ్డి,పూర్ణయ్య,సైదులు, పాపారావు, మట్టయ్య,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వస్త్ర దానం చేయడం అభినందనీయం

నన్నూరి నర్సి రెడ్డి

**మునగాల నవంబర్ 16 ప్రభాతవార్త** పేదలకు వస్త్రదానం చేయడం అభినందనీయమని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి. నర్సి రెడ్డి అన్నారు శనివారం రాత్రి మండల పరిధిలోని నరసింహా పురం గ్రామం లో. శ్రీ కోదండరామ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి సేవాసమితి సాంస్కృతిక సామాజిక సేవ ఆర్గనైజేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా వివిధ గ్రామాలలో పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు మహిళలకు వికలాంగులకు దాతల సహకారంతో వస్త్ర దాన కార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నారు కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే కళ్యాణాన్ని పురస్కరించుకొని ఇలా పేదలకు ఉచిత వస్త్రధాన కార్యక్రమం నిర్వహించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అన్యాక్రాంతమైన దేవాలయ భూముల సంరక్షణకై పోరాటం చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టే వారిని ప్రతి ఒక్కరూ పార్టీలకు రాజకీయాలకతీతంగా ఆదర్శంగా తీసుకోవాలని ఇలాంటి కార్యక్రమాలకు ప్రత్యేకంగా నన్ను ఆహ్వానించి ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే అవకాశం కల్పించిన సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



.ఆ తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని. ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా అవకాశం దొరకటం అదృష్టమని అదేవిధంగా తెలంగాణలో ఉన్న పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు టీటీడీ కమిటీ తరఫున. చర్చించి అవకాశ ఉన్నంతవరకు ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో సామాజిక సేవా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం పాటుపడాలని. నరసింహా పురం లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు తొలుత . గ్రామానికి విచ్చేసిన. నన్నూరి నర్సి రెడ్డి కి. గ్రామానికి చెందిన సేవాసమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలతో శాలు వాతో ఘనంగా స్వాగతం పలికి కోలాట బృందాలతో సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపుగా దేవాలయం వద్దకు రావడం జరిగింది తదుపరి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ ముదుంబై శేషాచార్యులు. ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. శేష వస్త్రం సమర్పించారు తదుపరి. పేదలకు ఉచిత వస్త్ర దానం ఏర్పాటుచేసిన వేదిక వద్ద నుంచి. వృద్ధులకు మహిళలకు వికలాంగులకు ఆయన చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహాపురం ఆకు పాముల కోదండ రామాపురం ముకుందాపురం చిలుకూరు మండలం కట్టకమ్మ గూడెం గ్రామాలకు చెందిన 500 మంది వృద్ధులు మహిళలు వికలాంగులకు వస్త్ర పంపిణీ చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ. కసిరెడ్డి శేఖర్ రెడ్డి వస్త్రధానానికి సహకరించిన దాతలు విద్యాసంస్థల అధినేత నీలా సత్యనారాయణ కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి. ప్రముఖ రంగస్థల కళాకారులు గుంటి పిచ్చయ్య విలాసకవి రమేష్ రాజు. సేకు శ్రీనివాసరావు .బారి లక్ష్మయ్య. రేవూరి బాబు అల్లి చిన్న రామయ్య. అల్లి చిన్న వెంకయ్య. మారేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వర్గీకరణ పై ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలి

కోదాడ నవంబర్ 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ అన్నారు.శనివారం పట్టణంలో నియోజవర్గ ఇన్చార్జి బనాల అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిమూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో మాట ఇచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో జనవరి 19న తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలని జరిగే మహాసభకు గ్రామ, గ్రామాన మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చేపట్టే దాకా మాదిగలు అంతా ఐక్యంగా ఉండి ప్రజలను



చైతన్యపరచి ఈనెల 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పాదయాత్రలు,సైకిల్ యాత్రలు, ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొని మాదిగలను ఐక్యం చేసి చైతన్య పరచాలన్నారు.ఈ సమావేశంలో ఏర్పుల చిన్ని మాదిగ, మరికంటి అంబేద్కర్, జానయ్య మాదిగ, బొల్లెపొంగు స్వామి నారకట్ల ప్రసాద్, కాశయ్య, చింత సైదులు మాదిగ, పిడమర్తి బాబురావు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావితరాలకు పౌరులు

**చిలుకూరు, నవంబర్ 16 ప్రభాతవార్త :** భారత తోలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలోని సాయియి గ్రామర్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు గవిని ఆంజనేయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుర్వయ్య, ఉమా, దీప్తి, నిర్మల, వినోదా తదితరులున్నారు.



## కోదాడ

## వార్త



## సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్

*నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త.*



మండల కేంద్రమైన నడిగూడెంలో కుల గణన లో భాగంగా శనివారం ఇంటింటి సర్వే ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో అనుసరించాల్సిన విధానాలు తెలియజేశారు. పకడ్బందీగా సమాచారాన్ని సేకరించి ప్రతిరోజు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. సర్వే చేసేటప్పుడు ప్రజల నుంచి సమస్యలు ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించాలన్నారు. నిర్ణయించిన గడువులోపు సర్వేను పూర్తి గావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హేమలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న పేపర్ బోయ్

**చిలుకూరు, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన కందుకూరి శ్రీనివాస్ పేపర్ బోయ్ (ఎజెంట్) గా ఇంటింటికి పెపర్ డెలివరి చేస్తున్నాడు, శనివారం ఉదయం పనిలో బాగంగా సీతారామపూరం లో పెపర్ వేసి తిరిగి ఇంటికి వస్తుండగా రోడ్డు మిదపర్సు దొరికింది. ఆ పర్సును స్థానిక పోలీస్స్టేసన్లో ఎఎస్ఐ వెంకటేశ్వర్లుకు అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. ఎచ్పి బంక్ సిబంది శ్రీకాంత్, తరుణ్ సహకారంతో వరి కోత యంత్రం డ్రైవర్ జానోత్ రవిని గుర్తించి బాదితుడికి ఆ పర్సును అప్పగించారు.పర్సులో రూ,6,000 నగదు, ఏటిఎం, పాన్కార్డు, ఆదార్కార్డు ఉన్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ను పోలీసులు, పలువురు అభినందించారు.



## ధాన్యాన్ని తరలించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త.*



రైతులు వరి పంట కోసేటప్పుడు, ధాన్యాన్ని తరలించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ సర్కిల్ సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం నడిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని ట్రాక్టర్ల పై ఎత్తుగా లోడు పెట్టుకుని వెళ్తున్న క్రమంలో విద్యుత్ ఘాతానికి గురికాకుండా చూసుకోవాలన్నారు. రైతులు సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి 500 రూపాయలు బోనస్సు పొందాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరి ధాన్యాన్ని కోయాలని కోసిన తర్వాత పట్టాలు కప్పి వర్షం నుంచి కాపాడుకోవాలని అన్నారు. రైతులు వాహనాల్లో ధాన్యాన్ని తరలించే విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే వ్యాసరచన పోటీలు ఉపయోగపడతాయి.

తుంగతుర్తి, నవంబర్ 15,

ప్రభాతవావిద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు వ్యాసరచన పోటీలు దోహదపడతాయని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ గ్రంథాలయ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్



కుమార్, ఫిజికల్ డైరెక్టర్ యాకయ్య,పాఠశాల ఉపాధ్యాయులు రాజన్న, నవీన్ ప్రసాద్, శ్రీనివాస్, రాజు, సునీత, రవికుమార్ బాబు, సామాజిక ఉద్యమ కార్యకర్త ఎనగందుల మల్లేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల కరపత్రం ఆవిష్కరణ

.నవంబర్ 16. ప్రభాతవార్త.



ఈనెల 29 30,డిసెంబర్ 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి మాట్లాడుతూ మహాసభలకు పార్టీ కార్యకర్తలు సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, మండల కమిటీ సభ్యులు కదారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, చిత్తలూరి సోమయ్య, వనం సోమయ్య పాల్గొన్నారు

# తహసిల్దార్ ఎంపీడీవో ల ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నూతనకల్.. నవంబర్ 16 ప్రభాత వార్త..

మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాలధారణ స్వాములకు ప్రతినిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారి సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, గురు స్వాములు కాముని సత్యనారాయణ,చూడి మధుసూదన్ రెడ్డి, పగిళ్ల వెంకట్ రెడ్డి తీగల శ్రీనివాసరెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,కల్లెం కృష్ణారెడ్డి,, కల్లెం శంభా రెడ్డి,బద్దం ప్రశాంత్



రెడ్డి, కాముని కిరణ్ కుమార్ దేవరకొండ సాయి గడ్డం మహేష్ గునగంటి మహేందర్ మారగాని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్, క లింగాల రామచంద్రయ్య, వెంకన్న ,అంజి, లింగమూర్తి, మల్లేష్, మధు వెంకటయ్య తదితర స్వాములు పాల్గొన్నారు.

# క్వాలిటీ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త:



క్వాలిటీ చికెన్ ను అందించి ప్రజల ఆదరణ పొందినప్పుడు వ్యాపారం అభివృద్ధి చెందుతుందని జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముదిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పాత శ్రీదేవిబార్ వద్ద మిఠాయిపొట్ల పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ చికెన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ కాళ్ళపై తాము స్వయం ఉపాధి పొందాలని ఆలోచించి చికెన్ సెంటర్ పెట్టడం అభినందనీయమన్నారు. నాణ్యమైన చికెన్ తో పాటు కోడిగుడ్లను అందించే క్వాలిటీ చికెన్ హబ్ సేవలను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సి ందిగా కోరారు. నిర్వాహకులు చిత్తలూరి నగేష్ మాట్లాడుతూ మా క్వాలిటీ చికెన్ హబ్లో నాణ్యమైన చికెన్ను వివాహాది శుభకార్యాలకు ఆర్డర్లపై అందిస్తామన్నారు. దుకాణ ప్రారంభం సందర్భంగా నెల రోజుల వరకు కిలో చికెన్ కొనుగోలు చేసిన వారికి నాలుగు కోడిగుడ్లు, అరకిలోకు రెండు కోడిగుడ్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, నాగరాజు, గౌస్, శ్యాం, ఉపేందర్, మధు, వెంకన్న తదితరులు ఉన్నారు.

# సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

.తుంగతుర్తి, నవంబర్ 16. ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ కురువ నాయక్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..సహకార బ్యాంకుల వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. రైతులు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు సహకార బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని, తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందించే సహకార బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ భూమి ఉన్న రైతులకు మార్టిగేజ్ చేసి నూతన గృహ నిర్మాణాలకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సహకార లక్ష్మి ద్వారా తక్కువ వడ్డీకే సీనియర్ సిటిజన్స్ కు రుణాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఎక్స్ప్రెస్ గోల్డ్ లోన్ కు ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా గ్రాము బంగారానికి రూ.5500 ఇవ్వన్నట్లు



తెలిపారు. అదేవిధంగా బ్యాంకు నుండి రుణాలు పొందిన రైతుల నుండి రూ.1,67000 లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనను జయప్రదం చేయండి..

సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త:

డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జనకు భారీ ఎత్తున మాలలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో ఛైర్మన్, జిల్లా ఇంఛార్జీ మేక వెంకన్న, పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం సింహ గర్జనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బిజెపి మనవాద తీర్పు అని 30 సంవత్సరాలుగా మాలలపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. మాలల ఆత్మగౌరాన్ని చాటడానికి ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ప్రతి మాల ఇంటికొకరు, గ్రామానికి ఒక వాహనం చొప్పున, మేధావులు, ఉద్యోగులు, తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు. మాల సంఘాలన్నీ సంఘటితమై నిర్వహించే ఈ సభ లో తమ సత్తా చాటాలని పేర్కొన్నారు. దళితుల్ని విచ్ఛిన్నం చేసే కుట్రను పాలకులు మానుకోవాలని హితవు పలికారు. ఈ మాలల సింహ గర్జనకు మాల ప్రముఖులు గడ్డం వివేక్, నాగరాజు,మేడి సత్యం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి, చెన్నయ్య, రాష్ట్ర కన్వీనర్ డి సర్వయ్య తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్, జిల్లా కన్వీనర్ చందాదాస్, కో కన్వీనర్ గాజుల రంబాయమ్మ,మద్దూరి కుమార్, వల్లమల్ల ప్రకాష్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అనుములపురి రామకృష్ణ, బొల్లెద్దు మహేందర్, అనుముల పురి బోస్,కూరపాటి విజయ్, చింతమల్ల జ్యోతి, చెవుల రమణ, గంధమల్ల విజయకుమార్, కట్ల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలనీ పరిశీలించిన సీఐ

నాగారం నవంబర్ 16నాగారం

మండల పరిధిలో ని వర్ధమానుకోట ఫణిగిరి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు నిర్వాహకులకు సహకరించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఆయన వెంట ఎస్సై ఐలయ్య ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా పులి చంద్రమోళి నియామకం

రాజాపేట, నవంబర్ 16 ప్రభాతవార్త



రాజపేట మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులుగా నమిల గ్రామానికి చెందిన పులి చంద్రమోళిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ నియామక పత్రం అందజేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన నియామక పత్రం అందుకొని కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ శాఖలో అనుబంధ సంఘాలు మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని హరినాథ్ కోరారు. సంఘము అభివృద్ధి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు పులి చంద్రమోళి చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు పులి చంద్రమోళిని అభినందించారు.

## ఉపాధి హామీ అమలులో రాజపేట ఆదర్శంగా నిలవాలి

రాజాపేట, నవంబర్ 16 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రికవరీలు లేనప్పుడే లక్ష్యం నెరవేరుతుందని సమయానికి పనులు చేపట్టినప్పుడే కూలీలు సంతోషంగా ఉంటారని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. శనివారం రాజాపేట లో 14వ, విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ లేనిచోట భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రాజపేట మండలం ఆదర్శంగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి గుర్రం సురేష్, విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, స్టేట్ టెక్నికల్ మేనేజర్ దత్తు, అంబుడ్స్ మెన్ వీరమల్లు, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, ఈసీ కర్ణాకర్, కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరులు పాల్గొన్నారు



# జోరుగా బాంబుల మోత

...చింతపల్లి కోళ్లఫారంలో అక్రమ పేలుళ్ల

...భయాంధోళనలో చుట్టుపక్కల రైతులు

...అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

... ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,16నవంబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గత నెల రోజుల నుండి జోరుగా బాంబుల మోత మోగుతోంది. సంబందిత అధికారులు స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు ,రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక భయాంధోళనకు గురవుతున్నారు. వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కోళ్లఫారంలో ఎలాంటి అనుమతులు లేకుండా కోళ్లఫారం యాజమాన్యం గత నెల రోజులనుండి కోళ్లఫారంలో నీటి కొరకు బ్లాస్టింగ్ నిర్వహిస్తూ గుంతలు తొవ్వుతున్నారు. అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ నిర్వహించడంతోపాటు పేలుడు పదార్థాలను వినియోగిస్తూ ఈ బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్నారు.దీంతో పంట పొలాల సమీప రైతులు భయాంధోళనకు గురవుతున్నారు.ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లాంటేనే



జంకుతున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోక పోవడంతో శనివారం స్థానిక ఎస్ఐ యాదయ్యకు తెలియ జేయడంతో ఆయన అట్టి స్థలానికి చేరుకుని బ్లాస్టింగ్ చేసే వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కోళ్లఫారంలో ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అక్రమ బ్లాస్టింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రెవెన్యూ ,పోలీస్,మైనింగ్ అధికారుల అనుమతులతో నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేత

*చండూరు,16నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాదగోని వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి చేతులమీదుగా 20 వేల వ్యయంతో కూడిన ప్రొజెక్టర్‌ను శనివారం ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాకుండా ప్రతి పేద విద్యార్థి చదువుకు దూరం కావద్దనే ఉద్దేశ్యంతో కస్తూరి ఫౌండేషన్ పని చేస్తుందన్నారు.ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు డిజిటల్ క్లాసులు,ఆన్‌లైన్ క్లాసుల ద్వారా పాఠశాలు బోధించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ శ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ మాజి ఎంపిటిసి సభ్యులు పల్లె వెంకన్న,చండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం,శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారావు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకోసం మహిళలను అన్నిరంగాల్లో ప్రోత్సహించాలి

*మర్రిగూడ,16నవంబర్,ప్రభాతవార్త:*

యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మహిళలకు సంతోష్‌యాదవ్ తన సొంత ఖర్చులతో కోలాటంలో శిక్షణ ఇప్పించారు.శిక్షణకు అయ్యే ఖర్చు ఇస్తానని మాట ఇచ్చి 41వేల రూపాయలను మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోలాటం ఆటలు,పాటలు ఆకట్టుకుంటాయన్నారు.పల్లె వాతావరణం,జానపద పాటలు కోలాటంలో ఇమిడి ఉంటాయని పేర్కొన్నారు.గ్రామానికి చెందిన మహిళలు కోలాటం నేర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు.వివిద రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా మహిళలు సామాజిక,ఆర్థిక అభివృద్ధి చెందడమే



లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు మహిళల ఆశీర్వాదం తనకు ఉండాలని కోరారు.అనంతరం సంతోష్‌యాదవ్‌ను గ్రామానికి చెందిన మహిళలు శాలువాతో సన్మానించి కృత్ఞతలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డును మరమ్మత్తులు చేయించాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్




**పెద్ద అడిశర్లపల్లి 16నవంబర్ ప్రభాతవార్త** ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడం కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు, శనివారం నాడు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పీ.ఏ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దుగ్యాల ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డును ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ. పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోడ్డు దుస్థితి వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాలకు వచ్చేటటువంటి విద్యార్థులు ఆటో,బస్సు, బైక్ రవాణా సౌకర్యం ద్వారా రావడం జరుగుతుంది రోడ్డు గుంతలుగా మారి కంకర తేలడంతో పాఠశాలకు ఆఫ్ కిలోమీటర్ దూరంలో దించడం వలన కాలినడక వేల్లవలసిన పరిస్థితి నెలకొందని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు నడుస్తున్నటువంటి సందర్భంలో ముందల ఉన్నటువంటి వాహనాలు దుమ్ము ధూళి కంకర తాకి ఇబ్బందులు గాయాల పాలవుతున్నారని అన్నారు.రోడ్డు వేసి సమయంలో సదర్ కాంట్రాక్ట్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వలనే రోడ్డు వేసిన కొంతకాలానికే త్వరగా పాడైందని అన్నారు అదేవిధంగా వర్షం వస్తే పాఠశాలకు వెళ్లాలంటే కూడా రాకపోకలు బంద్ అయినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు తక్షణమే విద్యార్థుల సమస్యలు తగిన అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని వారు అన్నారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో బియ్యపల్లి మండల కార్యదర్శి దున్న రవి,జెల్లల ఇద్దిరాములు,పొట్ల రాకేష్,మహేష్ పాల్గొన్నారు

## ప్రజలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి కల్పించాలి

**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం. ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి. టీవీ మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ. మాట ఇచ్చిన ఆరు గ్యారంటీ లతోపాటు ఉచిత విద్య ఉచిత వైద్యం,ఉపాధి ఇండ్లుని. ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. రాష్ట్ర ప్రభుత్వాన్ని. హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తరుణ్. మహారాజ్. రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్. మండల అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు




## మర్రిగూడ నూతన ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డికి యువత సన్మానం

*మర్రిగూడ,16నవంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.కృష్ణారెడ్డిని ఎరుగండ్లపల్లి యువజన నాయకుడు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ శనివారం శాలువాతో సన్మానించారు.ఈ నేపథ్యంలో సంతోష్ యాదవ్ ఆ గ్రామ యువజన సంఘాల సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సంతోష్‌యాదవ్ మాట్లాడుతూ రాజకీయ అంశాలకు తావు లేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరినట్లు వెల్లడించారు.మండలంలో ప్రజలు శాంతియుత ధోరణిలో ఉంటారని తెలిపారు.విధినిర్వహణలో పోలీస్‌శాఖకు పూర్తి సహకారం అందిస్తానని సంతోష్‌యాదవ్ హామీ ఇచ్చారు.

## ఘనంగా బాలల దినోత్సవం

*మర్రిగూడ,16నవంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని ఖుదాబక్షుపెల్లి గ్రామంలో బేతల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్‌షీట్లను అందజేశారు.ప్రతి రోజు సాయంత్రం గ్రామంలో 50మంది విద్యార్థులకు బేతల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ట్యూషన్ చెప్పడంతోపాటు వారికి భోజనం అందిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూడిద సురేష్,బూడిద కృష్ణయ్య,ఇస్కళ్ల మహేందర్,జాన్సన్,జ్యోతి,సంస్థ డైరెక్టర్ సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరు దాటితే భయం భయం.. వెలగని వీధి దీపాలు

*చింతపల్లి,16నవంబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని క్రిష్టరాయినిపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగటంలేదు.దీంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది.సాయంత్రం వేళ పాములు, తేళ్లు లాంటి విష పురుగులు సంచరిస్తున్నాయి. రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చెప్పినప్పటికీ పంచాయతీలో నిధులు లేవని సాకు చెప్పన్నాడని గ్రామస్తులు వాపోయారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజలే కళలను ప్రోత్సహించాలి



*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*

భారతీయ తాత్వికత, పుడమి తల్లి గుణం కళలల్లో ఇమిడి ఉందని అటువంటి కళలకు ఆయుష్షును పోసే బాధ్యత కళాకారులకే గాల ప్రజలందరిపై ఉందని తెలంగాణ తెలుగు పరిశోధక మండలి, నర్రా ఫౌండేషన్ చైర్మన్ డా॥నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీవిజయభారతి నాట్యమండలి - సురభి స్వరోణత్సవ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హ ఆ.రయి మాట్లాడారు. దశాబ్దాల క్రితం కడపలో సురభి ప్రాంతంలో ఆవిర్భవించిన కళాకారులు నేటికి కుటుంబ సమేతంగా తమ జీవితాలను నాటక కళకు అంకితం చేయడం స్ఫూర్తిదాయకమని అన్నారు. త్వరలో ప్రభుత్వం పేదలకు కల్పించబోతున్న ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన కళాకారులకు కేటాయించడంతో కళలను బ్రతికించిన వాళ్ళమవుతామని అన్నారు. ఒక పక్క సోషల్ మీడియా ఇటువంటి కళలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నప్పటికీ నాటక రంగాన్ని కళాకారులు నిబద్ధతో ముందుకు తీసుకువెళుతున్నారని అభినందించారు. "నాటకాలకు తరలిరండి" అనే నినాదాన్ని యువత అందుకుని కళలను ప్రోత్సహించాలని కాంక్షించారు. అనంతరం గత మూడు రోజులుగా జరిగిన వేడుకలలో మాయాబజార్, మాయల మరాఠి, భక్తప్రహ్లాద వంటి నాటకాలను ప్రదర్శించి అలరించిన కళాకారులను ఘనంగా సన్మానించి నర్రా ఫౌండేషన్ నుండి నాట్యమండలికి ఆర్థిక తోడ్పాటును అందజేశారు. కార్యక్రమంలో శ్రీవిజయభారతి నాట్యమండలి అధ్యఓఉడు లేఖజ్, కార్యదర్శి వి.ఉపేందర్, నాటక బృందం, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరు శ్రీనివాస్, నర్రా ఫౌండేషన్ కార్యదర్శి నర్రా వేణుగోపార్ రెడ్డి, రాంరెడ్డి, పుష్పగిరి, రాపోలు రాజశేఖర్, పల్లె సతీష్, బూరుగు గోపీకృష్ణ, నార్కట్‌పల్లి,సూర్యాపేట నెమ్మికల్ ప్రాంత కళాభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



ఈ నెల 17, 18 వ తేదీల్లో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కే.అరుణ ప్రియ, ఓఎస్‌డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలు తెలిపారు. శనివారం విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నాలుగు కాన్స్టిట్యూఎంట్ కళాశాలలకు కేంద్రాలను కేటాయించగా ఆర్ట్స్ కళాశాలలో 474 మంది, సైన్స్ కళాశాలలో 450, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో 528 , ఇంజనీరింగ్ కళాశాలలో 480 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన గుండ్రాంపల్లి విద్యార్థినులు



*చిట్యాల రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :*

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవాలలో భాగంగా నిర్వహించిన పుస్తక సమీక్షా రచన, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతులను పొందినట్లు ఆపాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం మసరం శ్రీనివాస్, తెలుగు భాషోపాధ్యాయురాలు డా.ఉప్పల పద్మ శనివారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 300మందికి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొనగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లికి చెందిన పదోతరగతి విద్యార్థిని కంకల శిరీష పుస్తక సమీక్షలో, బందారపు అక్షిత వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించారు. వీరికి శాంతా వసంత ట్రస్ట్ అధ్యక్షుడు, పద్మభూషణ్ కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి. రమణాచారి, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధానకార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, మంత్రి రామారావు, బాలసాహితీవేత్త గరిపల్లి అశోక్ లు ప్రశంసా పత్రం, రూ.500 నగదు ప్రోత్సాహంతో పాటు మెమోంటోను ప్రధానం చేశారు. ఈసందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ కథా రచనలో తమను పోత్సహిస్తున్న తెలుగు భాషోపాధ్యాయురాలు డా. ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలిపారు. బాలసాహితీవేత్తలు డా. వీఆర్ శర్మ, సీవీ ప్రసాద్, కేవీ కృష్ణారావు విద్యార్థినీలను అభినందించారు.

### విద్యార్థినులకు అభినందనలు..



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో ఇటీవల సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీలో కంకల శిరీష రాసిన మార్పు కథా రచన తృతీయ బహుమతి, కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవంలో భాగంగా నిర్వహించిన పుస్తక సమీక్షలో కంకల శిరీష, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో బందారపు అక్షిత ప్రథమ బహుమతి, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో 8వ తరగతి విద్యార్థిని సీమ హన్సిక రాసిన సాహసం కథ రచన కన్సోలేషన్ బహుమతి సాధించిన నేపథ్యంలో శనివారం ఆపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు విద్యార్థినిలను ఇంచార్జ్ హెచ్‌ఎం మసరం శ్రీనివాస్, తెలుగు భాషోపాధ్యాయురాలు డా. ఉప్పల పద్మ, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, సరితమ్మ, అమృతమ్మ, లక్ష్మమ్మ, రజని, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



మండల ప్రజలంతా ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షిస్తూ నార్కట్‌పల్లి బస్టాండ్ వెనుకగల శ్రీశ్రీ పార్వతీ రామ లింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా గౌడ్ కుటుంబ సమేతంగా పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఉమామహేశ్వరంలో కార్తీక దీపారాధనలు చేశారు. అందరూ సంతోషంగ ఆఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామ పంచాయితీ కార్మికుడు విశ్వనాధుల లక్ష్మీపతికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పంపించిన ఆర్థిక సహాయాన్ని శనివారం లక్ష్మీపతి నివాసానికి వెళ్ళి అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, నాయకులు చొల్లేటి వెంకటాచారి, మాజి వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, చిరుమర్తి అశోక్, బొడిగె స్వామి, బింగి శ్రీను, విశ్వనాధుల గణేష్, సోమనబోయిన నాగరాజు, సోమనబోయిన మధు, చొల్లేటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన చింత యాదమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ యువనేత బింగి మహేష్ యాదవ్ ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ పార్థివదేహానికి పూల మాలలు అర్పించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ బింగి కొండయ్య, కంచర్ల కుశల్ రెడ్డి, చింత శివ శంకర్, బెల్లి స్టాలిన్, సునీల్, మనోజ్, తోట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాన్‌ఇండియన్ జాతీయ పురస్కారోత్సవంలో చిలుముల బాల్ రెడ్డి




**నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త** హైద్రాబాదులో నిర్వహించిన పాన్ ఇండియన్ జాతీయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు, పిఆర్‌టియుటిజి నల్గొండ జిల్లా శాఖ అధ్యక్షుడు డా॥చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొ.కోదండరామ్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ డా॥అద్దంకి రా.ఆయోనా, నల్లగొండ జిల్లా మాజి విశ్రాంత డిఈఓ పాలడుగు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండపై మరిన్ని పరిశోధనలు రావాలి

**మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ..ఘనంగా నల్గొండ సమగ్ర స్వరూపం ఆవిష్కరణ**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 16**

తెలంగాణ సారస్వత పరిషత్తు నల్గొండ జిల్లా సర్వస్వాన్ని రూపొందించి విడుదల చేస్తున్నదని, గతంలో అనేక మంది వ్యక్తులు, సంస్థలపై కొన్ని జిల్లాలలో సారస్వాలు వచ్చినప్పటికీ తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన నల్గొండ జిల్లా సారస్వము సమగ్రంతో కూడుకొని ఉందని ,తెలంగాణ సారస్వత పరిషత్తు తీసుకువచ్చిన ఈ గ్రంథంలో అన్ని అంశాలను పొందుపరిచారని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సారస్వంత పరిషత్తు ను అభి నందించారు. నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ సభలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్య ధనుంజయ్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య సాగి కమలాకర్ శర్మ, సంయుక్త సంచాలకులు సమాచార ప్రజా సంబంధాల శాఖ కన్నెకంటి వెంకట రమణ, కార్యదర్శి జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్క ృతి, సాహిత్యం, పర్యాటక ప్రదేశాలు, జాతరలు, పండుగలు, వైద్య ఆరోగ్య వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో ఇది 20వ జిల్లా అని అన్నారు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన ఈరోజు కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనుంజయ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకటరమణ, నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్,, ప్రముఖ సాహితీవేత్త డా. శ్రీరంగా చార్య, డా. తండు కృష్ణ చైతన్య, డా. బండారు సుజాత శేఖర్, పున్న అంజయ్య, డా. భిన్నూరి మనోహరి, డా.సాగర్ల సత్తయ్య లు అతిథులుగా హాజరయ్యారు. సారస్వత పరిషత్తు ఇప్పటివరకు జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూలు, రాజన్న సిరిసిల్ల, వనపర్తి, నిజామా బాద్, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, కరీంనగర్ తదితరులు పాల్గొ న్నారు. సార్వత్రక పరిషద్ 19 జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను అందుబాటులోకి తెచ్చింది. నల్గొండ జిల్లా 20 వ ప్రచురణ. మరి కొన్ని జిల్లాల సమగ్ర స్వరూపం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సంపుటాలు పూర్తయితే వివిధ రంగాల్లో తెలంగాణ విశ్వరూపం ప్రదర్శితమయ్యే అక్షర సంపద అందుబాటులోకి వస్తుందని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తెలిపారు దాదా పు 435 పేజీలకు పైగా ఉన్న ఈ గ్రంధంలో నల్లగొండ జిల్లాకు సంబందించిన దాదాపు పలు చారిత్రక, సాహిత్య, నైసర్గిక స్వరూపం, విద్య, కళా, సాహితీ, రాజకీయ, ఆధ్యాత్మిక రంగాలపై 45 మంది ప్రముఖులు రాసిన వివిధ వ్యాసా లున్నాయి. శాసనాల శాస్త్రి గా పేరొందిన బీ.ఎన్ శాస్త్రి రచించిన నల్లగొండ జిల్లా సర్వస్వం అనంతరం సమగ్ర రూపంలో తిరిగి తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం వేలు బడిందని వెంకటరమణ అన్నారు

## విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి

**నల్గొండ నవంబర్ 16 ప్రభాత వార్త** విలేకర్ల ప్రధానమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాలలో జిల్లా సర్వసవం ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు జిల్లాలో వివిధ పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా లో 20 ఏళ్లుగా పనిచేస్తున్న నిరుపేద జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించా లని వినతిపత్రం అందజేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,కోశాధికారి గుండాల యాదగిరి, ఉయ్యాల లింగయ్య,ఎం డి సయ్యద్,సోమచంద్రశేఖర్,న గారా భాస్కర్, అశోక్ రెడ్డి,ఉపేందర్,సాధత్ అలీ,పుప్పాల మట్టయ్య, బజరంగ్ ప్రసాద్, కనకయ్య, కంది శీను, బాలరాజు, కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, శేఖర్, హరిప్రసాద్,



వెంకట్, అచ్యుతారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులను గుర్తించి అందరికీ న్యాయం చేస్తామని ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ ను ప్రెస్ క్లబ్ తరుపున శాలువాతో సత్కరించి బొకే అందజేశారు.

## ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డును మరమ్మత్తులు చేయించాలి




పెద్ద అడిశర్లపల్లి 16నవంబర్ ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడం కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు, శనివారం నాడు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పీ.ఏ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దుగ్యాల ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డును ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ. పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోడ్డు దుస్థితి వలన తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారని పాఠశాలకు వచ్చేటటువంటి విద్యార్థులు ఆటో,బస్సు, బైక్ రవాణా సౌకర్యం ద్వారా రావడం జరుగుతుంది రోడ్డు గుంతలుగా మారి కంకర తేలడంతో పాఠశాలకు ఆఫ్ కిలోమీటర్ దూరంలో దించడం వలన కాలినడక వేల్లవలసిన పరిస్థితి నెలకొందని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు నడుస్తున్నటువంటి సందర్భంలో ముందల ఉన్నటువంటి వాహనాలు దుమ్ము ధూళి కంకర తాకి ఇబ్బందులు గాయాల పాలవుతున్నారని అన్నారు.రోడ్డు వేసి సమయంలో సదర్ కాంట్రాక్ట్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వలనే రోడ్డు వేసిన కొంతకాలానికే త్వరగా పాడైందని అన్నారు అదేవిధంగా వర్షం వస్తే పాఠశాలకు వెళ్లాలంటే కూడా రాకపోకలు బంద్ అయినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు తక్షణమే విద్యార్థుల సమస్యలు తగిన అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని వారు అన్నారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో బియ్యపల్లి మండల కార్యదర్శి దున్న రవి,జెల్లల ఇద్దిరాములు,పొట్ల రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు పరికరాలు బహుకరణ

చిలుకూరు, నవంబర్ 16 ప్రభాతవార్త :

మండలంలోని బెతవోలు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెతవోలు గ్రామానికి చెందిన కంచర్ల సత్యబాబు రూ,15,000 వేల రూపాయల విలువగల పరికరాలను శనివారం ఎంఈవో గుర్వయ్యకు పాఠశాలలో అందజేశారు. సత్యబాబు తండ్రి కంచర్ల రాములు జ్ఞాపకార్ధం సౌండ్ బాక్స్‌లు, మైక్ స్టాండ్, పోడియంను అందజేసినట్లు తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ ఇటువంటి దాతల ప్రోత్సాహంతోనే పాఠశాలలో సకల సౌకర్యాలుబడి అవి విద్యార్థుల పురోగతికి ఎంతో దోహద పడతాయన్నారు. 10వ తరగతి పలితాలలో 10కి 10 జీపిఏ సాధించిన విద్యార్దులకు 10,000వేలు ప్రోత్సాహకం ఇవ్వటం అభినందనీయమని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవిత,చందా శ్రీనివాసరావు, ఉపేందర్, వీరబాబు, శౌరి, శ్రీరామ్ తదితరులున్నారు.






## రెయిన్బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి ప్రభాత వార్త** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్లో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వారోత్సవాలను తేదీ 6 11 2024 నుండి 14 11 2024 వరకు నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా తేదీ 6 11 2024న ఫ్యాన్సీ దుస్తుల పోటీ డైలాగుల పోటీ నిర్వహించడం జరిగింది. అందులో విద్యార్థులు రకరకాల వస్తువులతో అందరినీ అలరించడం జరిగింది డాక్టర్లు కామా టీచర్లు శాస్త్రవేత్తలు రైతులు సైనికులు రకరకాల అవసరదానుల పాఠశాలలకు వచ్చి ఉపన్యాసాల ద్వారా మరియు డైలాగుల ద్వారా తమ యొక్క ప్రతిభను చాటుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ఆనంద రెడ్డి గారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పర్వీను సుల్తానా గారు ,బాలయ్య, యశ్వంత్, నాగమణి ,విజయలక్ష్మి, సంధ్యా, ధనమ్మ ,శైలజ ,మాధవి సువర్ణ, ఉమామహేశ్వరి ,శోభారాణి ధనలక్ష్మి ,శోభారాణి, లలిత ,నిఖిత, దీపికా ,సరస్వతి, రాధిక, సుజాత, సుష్మ ,శ్రీలత, స్వాతి ,కళ్యాణి ,కీర్తి చందన, సరిత, అనంతలక్ష్మి, డాన్స్ మాస్టర్ చిన్న తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పత్రికా విలేకరులకు మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి సన్మానం

కొండమల్లేపల్లి, ప్రభాత వార్త

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని పాలకేంద్రం రైతు విశ్రాంత భవనం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని పత్రికా విలేకరులకు సన్మానం చేయడం జరిగింది..ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు మన చుట్టూ జరిగే మంచి చెడులను సమాజంలో అందరి దృష్టికి తీసుకువస్తూ, సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం లో ముందుంటూ ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అని నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ..ప్రజాస్వామ్య పరిరక్షణకై కలమే కరవాలంగా చేసుకుని యుద్ధం చేసే ప్రతి పాత్రికేయుడికి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్ కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక అనిల్ మరియు మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

నడిగూడెం, నవంబర్ 16, ప్రభాతవార్త.

మండలంలోని చెన్నకేశవపురం ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో దున్న నాగమ్మ మృతి చెందారు. శనివారం కాగిత రామచంద్రపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# కుంభం రమణారెడ్డి సేవలు ఎనలేనివి...

## లీలితి కుంభ అనిల్ కుమార్ రెడ్డి ..

*వలిగొండ, నవంబర్ 16 ప్రభాతవార్త :*

దివంగత నేత కుంభం రమణారెడ్డి సేవలు మరువలేని అని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం వలిగొండ పట్టణంలో రమణారెడ్డి 22వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలిగొండ పట్టణాన్ని కాకుండా పరిసర ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, వలిగొండ అభివృద్ధికి తన సొంత స్థలాలు విద్యుత్ సబ్ స్టేషన్ కు,బస్ స్టేషన్ కు, ఎస్సీ కాలనీకి, పిఎసిఎస్ కు, పోలీస్ స్టేషన్ కు,ఆసుపత్రికి విరాళంగా ఇచ్చి చిన్న గ్రామాన్ని మండల కేంద్రంగా చేసిన మహానుభావుడని ఆయన ఆశయ సాధన తోనే ముందుకు వెళుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు కుంభం విద్యాసాగర్ రెడ్డి,వెంకట పాపిరెడ్డి, పాశం సత్తిరెడ్డి కంకాల కిష్టయ్య,బత్తిని లింగయ్య,సహదేవ్, నాగేష్, పాండు, పబ్బు ఉపేందర్ బోస్ గుర్రం లక్ష్మీరెడ్డి,ఉలిపే పాండు మోటె.పరంధాములు, ఐటిపాముల రవీంద్ర,జుకంటి ముత్యాలు,నరసింహ, రాచమల్ల తిరుపతి, కొండూరు సాయి, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# లింకు రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం సులభం అవుతుంది...

## లీలితి కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ,నవంబర్ 16 ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం సులభమై మౌలిక వసతులు తీర్చుకోవచ్చునని భువనగిరి శాసనసభ్యులు కున్భ.అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలను కలిపే లింక్ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడుతూ మండలంలోని కంచనపల్లి నుండి భువనగిరి మండలం ఎర్రబెల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర 3.36 కోట్ల వ్యయంతో, చెర్బిపల్లి నుండి మొగిలిపాక వరకు 2.2 కిలోమీటర్ల మేర 1.88 కోట్ల వ్యయంతో, వలిగొండ తోరూర్ రోడ్ నుండి ముద్దాపురం వరకు 2.8 కిలోమీటర్ల మేర 2.35 కోట్ల వ్యయంతో, వలికొండ తొర్రూర్ రోడ్ నుండి లోతుకుంట వరకు 1.8 కిలోమీటర్ల మేర 1. 62 కోట్ల వ్యయంతో మొత్తం తొమ్మిది కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిధుల నుండి నిర్మించడం జరుగుతుందని, అదేవిధంగా మూసీ నదిపై సంగెం వద్ద మంత్రి వెంకటరెడ్డి నిధులతో హైలెవెల్ వంతెన, భీమ లింగం, ధర్మారెడ్డిపల్లి,పిల్లాయపల్లి సాగునీటి కాలువ మరమ్మత్తులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధుల ద్వారా పనులను త్వరలో ప్రారంభించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు పాశం.సత్తి రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టయ్య,మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, మచ్చ గిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి నాయకులు వాకిటి అనంతరెడ్డి,నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్,గరిసే రవి,చెరుకు శివయ్య ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు లైబ్రరీలో పుస్తకాలను చదివి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :;;*

విద్యార్థులు లైబ్రరీలో పుస్తకాలను చదివి తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సి డబ్ల్యూ సి చైర్మన్ బండారు జయశ్రీ విద్యార్థులకు సూచించారు.శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి టి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఖీగ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యతఖీ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్ఞాన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. విద్యార్థులు పట్టుదలతో తమలో ఉన్న నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని పెంచుకునేందుకు లైబ్రరీ మంచి అవకాశం అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు గ్రంథాలయాల ప్రాముఖ్యత గు రించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్, రిటైర్డ్ ఉద్యో గి బి. జ్ఞానేశ్వర్,లైబ్రరియన్స్ సిహెచ్ రుకోదర్ టి యాదగిరి, స్వామి ,గ్రంథాలయ ఉద్యోగులు. కావ్య. శ్రీనివాస్. లక్ష్మమ్మ, పాఠకులు పాల్గొన్నారు.





# గీతా కార్మికులకు ఎక్స్రేషియా 10 లక్షల కు పెంచాలి.

*మోత్కూర్ నవంబర్ 16 ప్రభాతవార్త.*

గీతా పనివారల సంఘం మోత్కూర్ మండల రెండో మహాసభ శనివారం గీతా కార్మికుల సంఘం అధ్యక్షుడు బీసు సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూగీత పని వారల సంఘం ధర్మ బిక్షం గారు స్థాపించి గీత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి గీసే వాడిదే చెట్టు అని గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా కోసం లక్షలాది మంది గీత కార్మికులను సమీకరించి పోరాటం నిర్వహించిన ధర్మ బిక్షం గారు గీత కార్మికుల పెన్షన్ కోసం అనేక పోరాటాలు చేసి సాధించిన ఘనత గీత పని వారల సంఘానికి దక్కిందని వారు తెలిపారు గీత కార్మికుల పెన్షన్ 2000 నుంచి 5000 రూపాయల వరకు పెంచాలని ఇప్పుడు ఇస్తున్న ఐదు లక్షల ఎక్స్రే షన్ 10 లక్షల రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు తదనంతరం మండల పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మోత్కూరు మండల అధ్యక్షులుగా బత్తిని శ్రీనివాసులుమోత్కూర్ మండల కార్యదర్శిగా ఎడ్ల నరేష్ పట్టణ అధ్యక్షులుగా బిసు సత్యనారాయణ పట్టణ కార్యదర్శి బోయిన వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మోత్కూరు సిపిఐ మండల కార్యదర్శి అనెపు వెంకట్ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్ గీత సంఘం నాయకులు మొరిగాల రాజయ్య మల్లె బోయిన అంజయ్య బుచ్చయ్య చాపల మల్లయ్య అన్నెప్పు ఆరె సోమయ్య




# భువనగిరి వార్త



# అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజలు ప్రారంభం

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ , నిత్య అర్చకులు



ఆర్ నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో మండల కాల గణపతి హోమం ,ద్వజారోహణం, గోపూజ,మహా సుదర్శన హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి మిసిరిలాల్ ఘటాని, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటిమల్ల రాములు, ఉపాధ్యక్షులు అయిత శ్రీనివాస్, మార్త వెంకటేశం, చింత రవి, ఎర్రం రాజశేఖర్, సభ్యులు పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్ , మరియు ఉపేష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి

## టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి పోత్తం శెట్టి కరుణాకర్

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :*

పత్రిక రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ప్రధాన



కార్యదర్శి పోత్తం శెట్టి కరుణాకర్ కోరారు.శనివారం భువనగిరిలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు గడసందుల నాగరాజు, సీనియర్ నాయకుడు కందుల శ్రీనివాస్, ప్రింట్ మీడియా పట్టణ అధ్యక్షుడు మరికొండ మల్లేష్, ఎలక్ట్రానిక్ మీడియా పట్టణ ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*అడ్డగూడూరు, నవంబర్ 16 ప్రభాత వార్త:*

మండలంలోని ధర్మారం గ్రామానికి శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఉమా నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. 11 కేవీ ఇండస్ట్రియల్, ధర్మారం 11కేవీ ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో 3గంటలు సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

# లైసెన్స్ దడువాయిలను వే బ్రిడ్జి అపరేటర్లుగా నియమించాలి

<u>*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*</u>

వ్యవసాయ మార్కెట్ చట్టం ప్రకారం లైసెన్స్ పొందిన దడువాయిలను వేబ్రిడ్జి అపరేటర్లుగా నియమించాలని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కమిటి దడువాయి యూనియన్ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు, మిర్యాలగూడ మండలం అవంతీపురం ఉన్నతశ్రేణి కార్యదర్శికి వినతిపత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రధానకార్యదర్శి బంటు సైదులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ చట్టం 1969 సెక్షన్ 49 సబ్‌రూల్ 7(1) ప్రకారం లైసెన్స్ పొందిన 55మంది దడుయివాలను రైస్‌మిల్లు వే బ్రిడ్జి వద్ద అపరేటర్లుగా నియమించాలని కోరారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పుల దృష్ట్యా రైతులందరూ సన్నరకం ధాన్యాన్ని పండించడంతో వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌కు ధాన్యం రాకపోవడంతో తమ పరిస్థితి దయనీయంగామారిందని, అందువల్ల తమ జీవనోపాధి కొరకు తమను వే బ్రిడ్జి అపరేటర్లుగా నియమించాలని కోరారు.



దాని వల్ల తమకున్న అనుభవంతోమిల్లుకు వచ్చే ధాన్యం వివరాలతో పాటు, సరైన తూకం తదితర రికార్డుల నిర్వహణతో పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ అదాయాన్ని మెరుగుపరిచేఅవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిమట మదార్, షేక్ బిక్కన్‌అలీ, కరుణాకర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడలో గ్రూప్-3 పరీక్షలు

### -పకడ్బందీగా 28 పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు..,7944మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

<u>*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*</u>

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో ఈనెల 17,18 తేదీల్లో గ్రూప్-3పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్‌అమిత్‌మాలెంపాటి తెలిపారు. మిర్యాలగూడ పట్టణ,మండలంలో మొత్తం 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఇద్దరు డిపార్ట్‌మెంట్‌ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. 28 పరీక్షా కేంద్రాలకు సుమారు 420 ఇన్విజిలేటర్లను నియమించారని, పరీక్షలకు 7,944 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. 4 రూట్‌లు, 8 ఫ్లేయింగ్‌స్క్వాడ్‌లు పరీక్షలపై పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 17నఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్-1 పరీక్ష ఉంటుందని, మధ్యాహ్నం 2:30గంటల నుండి 5:30గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 18న ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్-3 పరీక్షఉంటుందన్నారు.




ప్రతి పరీక్షా కేంద్రంలో హాజరయ్యే అభ్యర్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని, పరీక్ష కేంద్రానికి అభ్యర్థులుఒక గంట ముందే చేరుకోవాలన్నారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ తీసుకున్న తదుపరి పరీక్ష కేంద్రం లోపలకు అనుమతిస్తారన్నారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిందన్నారు.

## మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలి

<u>*త్రిపురారం. ప్రభాతవార్త:*</u>

దళితులను వర్గీకరణ పేరుతో చీల్చే కుట్రలను ఎండగడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సింహ గర్జన కరపత్రాన్ని మాజీ ఏఎంసీ చైర్మన్ కామర్ల జానయ్య, కో చైర్మన్లు రేకుల సైదులు, భోగరి విజయ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు అందించిన రిజర్వేషన్ ఫలాలను కులాల పేరుతో విడదీసి దళితుల మధ్య చిచ్చుపెట్టే వర్గీకరణను



వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నూనె చెన్నాలు, సంఘ నాయకులు జలేందర్, కోటేష్, రమేష్, మధు, యాదయ్య, ఎలక్షన్ రావు,లక్ష్మణ్, వెంకట్, శివ, గౌతమ్, రాము, సత్తయ్య తదితరులున్నారు.

## బట్టుగూడెంలో మహాపడిపూజ మహోత్సవం

<u>*పెద్దవూర, నవంబర్ 16 ప్రభాతవార్త:*</u>

మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం సందర్భంగా సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములకు, ఆంజనేయమాల ధరించిన స్వాములకు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బట్టుగూడెం గ్రామంలో అతిపెద్ద మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహాపడి పూజ కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ రామరావు తాంత్రిక గురుస్వామిచే, మండల గోవింద్ గురుస్వామి, పాగంటి మల్లయ్య గురుస్వామి, పేరూరు గోవింద్ గురుస్వాముల ఆధ్వర్యలో నిర్వహించడం జరిగింది. ఈ మహాపడి పూజ కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 4200మంది అయ్యప్ప స్వాముల, ఆంజనేయ స్వాములు, భక్తులకు సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా అల్పాహారాన్ని ఏర్పాటు చేసిన అల్పాహార దాత బుసిరెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని పూజ నిర్వాహకులు కూన్‌రెడ్డి గోవిందరెడ్డి తెలియజేశారు.



## రెయిన్‌బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



<u>*కొండమల్లేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:*</u>

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వారోత్సవాలను 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 6వ తేదీన ప్యాన్సీ దుస్తుల పోటీ డైలాగ్‌ల పోటీ నిర వ్వహించడం జరిగింది. అందులో విద్యార్థులు రకరకాల వస్తువులతో అందరిని అలరించడం జరిగింది. డాక్టర్లు, టీచర్లు, శాస్త్రవేత్తులు, రైతులు, సైనికులు రకరకాల అవసరదానుల పాఠశాలకు వచ్చి ఉపన్యాసాల ద్వారా, డైలాగుల ద్వారా తమ ప్రతిభను చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనందరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ర్వీన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్, నాగమణి, విజయలక్ష్మి, సంధ్యా, ధనమ్మ, శైలజ, మాధవి, సువర్ణ, ఉమామహేశ్వరీ, శోభరాణి, ధనలక్ష్మి, శోభరాణి, లలిత, నిఖిత, దీపికా, సరస్వతి, రాధిక, సుజాత, సుష్మ, శ్రీలత, స్వాతి, కళ్యాణి, కీర్తి, చందన, సరిత, అనంతలక్ష్మి, డాన్స్ మాస్టర్ చిన్న తదితరులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ వార్త**

## గ్రూప్-3 పరీక్షలకు పటిష్ట

### బందోబస్తు..మిర్యాలగూడలో 144సెక్షన్ అమలు

### -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

<u>*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*</u>



మిర్యాలగూడలో నేడు జరుగుతున్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లుమిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు తెలిపారు. శనివారం స్థానిక ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అయన మాట్లాడుతూ బందోబస్తు కోసం ఐదుగురు సిఐలు, 15మంది ఎస్ఐలు, ఎఎస్ఐలు, 130మంది కానిస్టేబుళ్లు సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లుపేర్కొన్నారు. అది, సోమవారాల్లో రెండురోజుల పాటు పరీక్ష కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, రెండు రోజుల పాటుపట్టణంలో ఉన్న అన్ని జీరాక్స్ సెంటర్లను మూసివేయాల్సిందిగా కోరారు. అభ్యర్థులు ఎగ్జామ్ సెంటర్లకు సరైన సమయంలో హాజరుకావాలని డిఎస్‌పి కోరారు. ఈ సమావేశంలో సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, వీరబాబు, భీసన్న, ఎస్ఐలు సుధీర్‌కుమార్, కృష్ణయ్య, శ్రీనునాయక్, పి.లోకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్:3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్ధార్ హరిబాబు



<u>*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*</u>

ఈనెల 17,18 తేదీల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్షలు మిర్యాలగూడ పట్టణ, మండలంలో మొత్తం 28 పరీక్ష కేంద్రాలనుఏర్పాటు చేయడం చేసినట్లు మిర్యాలగూడ తహశీల్ధార్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్షలకు 7944 మంది అభ్యంర్థులుహాజరుకానున్నారని, పక్భందీ ఏర్పాట్ల నడుమ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని విజేతడిగ్రీ కళాశాలలో పరీక్షాకేంద్రాన్ని పరిశీలించి అభ్యర్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. సిసి కెమెరాల నిఘా, పటిష్టభద్రత ఏర్పాట్లతో పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. అయన వెంట కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయలున్నారు.

## భక్తితో కార్తీక దీపాలు

<u>*కొండమల్లేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:*</u>

కార్తీక మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో భక్తుల తెల్లవారుజామున ఆలయాలకు వెళ్లి పరమశివునికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించి దీపారాధన చేశారు. ఆలయ ప్రాంగణాలు శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో పురోహితులు పాల గణపతి శర్మ, పాల శివయ్యశర్మ, దేరం జయప్రకాష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆర్డిఓ

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ నగర్ కొనుగోలుసెంటర్ ను ఆర్డిఓ ఆర్ వేణుమాధవ్ రావు పరిశీలించారు. మిల్లు ట్యాగింగ్ చేయించారు . శనివారం నాడు కాంటాలు వేయాలని సూచించినారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు కాంటాలు లేటయినా రైతులకు ఇబ్బందులు ఎదురైన అలాంటి సెంటర్ నిర్వాహకులపై చర్యలు తప్పవని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. హరి ప్రసాద్ ఏవో నాగేశ్వరరావు ఏపిఎం మధుసూదన్ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## గురుకుల బాలురపాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పై కేసు నమోదు

*తుంగతుర్తి నవంబర్ 16. ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలుర పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గుగులోత్ యువరాజును కొట్టాడని అతని తండ్రి గుగులోతు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు కూడా పాఠశాలలో విద్యార్థులపై చేయి చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు

## తండ్రి వారసత్వ భూమిపై హక్కు కల్పించాలని కోరుతూ కూతుళ్ళ నిరసన

**భూమి కోర్టు పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ చేసిన వైనం**

**రిజిస్ట్రేషన్ చేయొద్దని ముందుగానే తహసిల్దార్ కోరిన కూతుర్లు.**

*...తుంగతుర్తి నవంబర్ 16. ప్రభాతవార్త*

తండ్రి వారసత్వ భూమిపై బిడ్డలకు హక్కు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ కూతుర్లు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది . మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన అన్నపర్తి ముత్తయ్య కు ఊరు చివరలో సర్వేనెంబర్ 29, 30 ఇ /రూ లలో సుమారు 1.22 ఎకరాల పట్టా భూమి ఉన్నది. ఇతనికి ఇద్దరూ భార్యలు. మొదటి భార్యకు అయిదుగురు సంతానం అనంతరం భార్య మృతి చెందడంతో రెండవ భార్య అనపర్తి నాగమ్మకు ఇరువురు కుమార్తెలు కలరు. నాగమ్మ కుమార్తెల పెళ్లి కూడా మొదటి భార్య 5 గురు అక్కలు కలిసి వీరి వివాహం చేసినారు. రెండు నెలల క్రితం ముత్తయ్య తన భూమిని ఎవరికి చెప్పకుండా, మరొకరికి అమ్మినట్లు రిజిస్ట్రేషన్ చేయించాడు. తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయకముందే మొదటి భార్య ఐదుగురు బిడ్డలు కలిసి, సార్ రిజిస్ట్రేషన్



చేయొద్దని, తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. దీనికి తోడు బిడ్డలు భూమిపై కోర్టులో కేసు కూడా వేయించారు. అయినప్పటికీ తాసిల్దార్ దయానంద్ నియంత పోకడతో, ఆ భూమిని బానోతు భూమిక పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. తండ్రి ముత్తయ్య వారసత్వ భూమిపై తమకు హక్కు కల్పించాలని కోరుతూ మహిళలు జిల్లా కలెక్టర్ వేడుకుంటూ జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని ముత్తయ్య కుమార్తెలైన వడకల లక్ష్మీ, సైదమ్మ ,మరియమ్మ, మల్లమ్మ నాగమ్మ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

*మోతె.. నవంబర్ 16, ప్రభాతవార్త..*

నాయకులు ,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర వాణిజ్య సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసు అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ .100 లతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐదు లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం సభ్యత నమోదు హడక్ కమిటీ



సభ్యులు ముత్తి నేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణ, కొండ సోమయ్య, అండెం సైదులు, సైదులు అల్లిపురపు వెంకటరెడ్డి, గొల్ల గోపుల నారాయణ, గురజాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ రాములు, చింత రవి ,అశోక్ , గణేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

*మద్దిరాల నవంబర్ 16*

:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలించారు మండల పరిధిలోని రామచంద్రపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమిన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఎస్సై వీరన్న ఏఈఓ అనూష శేరి రాధిక మహిళా సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు



## గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.

*సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త:*



జిల్లా గ్రంధాలయ సంస్థ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వివిధ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణం పై ప్లాస్టిక్ ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి బాలమ్మ, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం. ఎస్.శ్రవణ్ కుమార్, గ్రంథాలయ అధికారి వద్దే శ్యాంసుందర్ రెడ్డి, లైబ్రేరియన్ యం. వి. రంగారావు, కె. విజయభాస్కర్, పి.సృజన ఉపాధ్యాయులు చారి, సుమతి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి వి, గవిశ్వజ్ఞ చారి పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## హార్వెస్టర్ల యజమానులతో సమావేశం

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో హార్వెస్టర్ల యజమానులతో ఆర్డిఓ ఆర్ వేణు మాధవరావు సమావేశం నిర్వహించినారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి కోతలు చేయాలని ఆర్ డి ఓ సూర్యాపేట తెలిపినారు. ఏవో లు రైతుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.హరిప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ జాన్ మమ్మద్ ఏవో నాగేశ్వరరావు ఎస్ ఐ వి సురేష్ ఏపిఎం మధు ఏఈఓ లు ఆర్ ఐ లు, పాల్గొన్నారు



## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డిఓ

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ ఉన్న మరియు కుల సర్వేను యొక్క డేటా ఎంట్రీని సోమవారం నుండి చేయుటకు కంప్యూటర్లు మరియు ఇతర సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆర్డిఓ వేణు మాధవరావు మున్సిపల్ సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు తహసీల్దార్ బి.హరిప్రసాద్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



## నైట్ వాచ్ మెన్ పై చర్యలు తీసుకోరా?

*నాగారం నవంబర్ 16నాగారం*

మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ గా పని చేస్తున్న వ్యక్తి విధులకు హాజరు కాకుండా అవినీతికి పాల్పడుతున్నాడు అని వార్త పత్రికలలో వచ్చిన వాచ్ మెన్ పై చర్యలు ఏవి అని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ అధికారుల మత్తు వదలక పోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మామూల మత్తులో మునిగి తేలుతున్నారు అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.జరిగిన యధార్థ సంఘటనల గురించి వార్త కథనాలు వ్రాస్తున్నపటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.నెల రోజుల నుండి రిజిస్ట్రార్ లో సంతకం చేయకుండా ప్రిన్సిపాల్ చర్యలు తీసుకున్న సంబంధిత జిల్లా అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం లో విపలమైనారు.అధికార యంత్రాంగ పని చేస్తుందా లేక నిద్రావస్థలో ఉందా అని మండల మేధావి వర్గం ప్రశ్నిస్తుంది. విద్యుత్ శాఖలో చేస్తున్న మరో ఉద్యోగం పై విచారణ ఏది అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి నైట్ వాచ్ మెన్ అవినీతి పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సర్వే సక్రమంగా నిర్వహించాలి. ఆర్డీవో

*తిరుమలగిరి నవంబర్ 16 ప్రభాతవార్త*

సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేను రెండు నితీ లను ఆర్డీవో వేణుమాధవ్ రావు సందర్శించారు. మున్సిపల్ పరిధిలోని సర్వేను సక్రమంగా చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రామంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు తాసిల్దార్ బి.హరి ప్రసాద్ ఎంపీఎస్ఓ ఎం.కిషన్ వార్డ్ ఆఫీసర్ శోభ ఏనుమేరేటర్స్ పాల్గొన్నారు.



# అంజన్న గట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి ,నవంబర్ 16 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల అంజన్న గట్టు ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రామలింగేశ్వర స్వామిని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను గజమాలతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు, జిల్లా ఓబీసీ కన్వీనర్



దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి

ఆలేరు నవంబర్ 16 ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత అధ్యక్షుడు పండుగ బాలు యాదవ్ అన్నారు శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ గార్డెన్ లో పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ జిల్లా చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్ జిల్లా కార్యదర్శి పల్లపాటి బాలయ్య ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు చెక్క వెంకటేష్ ముదిరాజ్ జిల్లా నాయకులు జిల్లా కృష్ణా ముదిరాజ్ జిల్లా



నాయకులు గొడుగు నరసింహ ముదిరాజ్ యాదగిరిగుట్ట అధ్యక్షులు ఇండ్ల వెంకటేష్ ముదిరాజ్ భువనగిరి అధ్యక్షులు ఎనబోయిన సత్యనారాయణ ముదిరాజ్ మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పండు ముదిరాజ్ జిల్లా నాయకులు బత్యం బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## అనుకున్న లక్ష్యన్ని సాధించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్ నందు మెడికో విద్యార్థిని శిగ గౌతమికి లక్ష చెక్కును కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అందజేశారు. శిగ గౌతమి గురించి పేపర్లలో వచ్చిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్. తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి నీట్ పరీక్ష రాయగా ఎంబిబిఎస్ సీటుకు ఎంపిక అయ్యింది, తల్లిదండ్రి లేకపోయినా తాతా నాయనమ్మ సహకారంతో తను కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆమె బాగా చదవాలని మంచి డాక్టర్ అవ్వాలని ఆశయంతో కలెక్టర్ ప్రభుత్వం తరఫున ఒక లక్ష



రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుకొని మంచి డాక్టర్ గా పేరు పొందాలని ఆశీర్వదించారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి సీఐ శ్రీనివాస్

మద్దిరాల, నవంబర్ 16 ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలించారు. మండల పరిధిలోని రామచంద్రాపురం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ వీరన్న, ఏఈవో అనూష, శేరి రాధిక, మహిళా సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.



## మృతురాలి పార్థ దేహానికి నివాళులర్పించిన.

.సూర్యపేట నవంబర్ 16 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గొండాల అశోక్ తల్లి గొండాల వరలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి నా మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి. ఆయనతోపాటు బీరేస్ నాయకులు తదితరులున్నారు



# మండలంలోని పత్రికా విలేకర్ల ఘన సన్మానం

కొండమల్లేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:

జాతీయ పత్రికా దినత్సోవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలకేంద్రం రైతు విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పత్రికా విలేకరులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు మన చుట్టూ జరిగే మంచి చెడులను సమాజంలో అందరి దృష్టికి తీసుకవస్తూ, సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ముందుంటూ ఒక్క సిరాచుక్కు లక్ష మెదళ్లకు కదలిక అని నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ..ప్రజాస్వామ్య పరిరక్షణకై కలమే కరవాలంగా చేసుకుని యుద్ధం చేసే ప్రతి పాత్రికేయుడికి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మంగ్యానాయక్, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక అనిల్, మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులను మించిన దైవం లేదు

తుర్కపల్లి, నవంబర్ 16 ప్రభాతవాం

త్తల్లిదండ్రులను మించిన దైవం లేదని ప్రముఖ కవి, రచయిత, నటుడు అక్కిరాజు సుందర రామకృష్ణ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన విలువలు విద్యలో



భాగంగా లైన్స్ క్లబ్ మీర్పేట్ వారి సారథ్యంలో విద్యార్థులకు గురువు, తల్లిదండ్రులు ,విద్య, ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు చెప్పిన ప్రకారం నడుచుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, మెరుగు వెంకట దాసు, లైన్స్ క్లబ్ మీర్పేట అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు నారాయణరావు, వీరభద్రరావు ,గుడి గంటల రాములు, ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉపేందర్ రావు, శ్రీనివాస చారి, బిక్షమయ్య ,సతీష్ కుమార్, మధుకర్, విష్ణు, విశ్వేశ్వరరావు, అంబాజీ ,సుజాత, మాధురి, హరిత ,వెంకటలక్ష్మి, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## నమిల లో జడ్పీ సీఈఓ శోభారాణి ఆకస్మిక సందర్శన

రాజాపేట, నవంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలో ఇంటింటి సర్వే 50 పూర్తయిందని ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి అయ్యే అవకాశం ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు వెంటనే బిల్లులు చెల్లింపు జరుగుతుందని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. శనివారం రాజాపేట మండలం నమిల



గ్రామంలో ఇంటింటి కులగనన సర్వే, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ ను సర్వే చేస్తున్న విధానంను అడిగి తెలుసుకుని అభినందించారు. ధాన్యం కొనుగోలు వివరాలను పిఏసిఎస్ సీఈవో సిల్వేరు శేఖర్ గౌడ్ ను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. జెడ్పి సీఈవో వెంట ఎంపీడీవో నాగవేణి తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 ఘనంగా ఏర్పాట్లు చేయాలి

నవంబర్ 16 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పరిపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యప్తంగా విజయోత్సవ కార్యక్రమాలు చేస్తుందని, మన జిల్లా లో ఘనంగా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. టీం 1 జయ జయహే ప్రజాపాలన తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ అలేఖ్య వుంజుల కార్యక్రమం సూర్యపేట జిల్లాలో హుజూర్నగర్ నందు 24 11 20 24న కార్యక్రమం నిర్వహించబడుతుందని, అలాగే టీం 2 ప్రజా ప్రభుత్వం పిలిచింది కార్యక్రమం 3122024 రోజున హుజూర్నగర్ నియోజకవర్గమునందు శ్రీ అనంత దుప్పుల నాగరాజు టీం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని దీనిలో తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న వెల్ఫేర్ స్కీమ్స్ పై ఈఈ బృందం ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు రోజుకు 6 గ్రామాలను ప్రచారం చేస్తూ, రెండు టీములు కళారూపాలు నిర్వహిస్తూ ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వీరు ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు ,డిఇఓ అశోక్ , సిపిఓ యల్ కిషన్ ,డి టి డి వో శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్,డిపిఓ నారాయణ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్16,*

హుజూర్ నగర్ పట్టణంలో అయ్యప్ప స్వామి నగర సంకీర్తన వేడుకలు అయ్యప్ప మాల ధారణ చేసిన శుక్రవారం రాత్రి భక్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ర పట్టణంలోని కోదాడ రోడ్ లో గల అభయాంజనేయ స్వామి ఆలయం నుండి స్థానిక శివాలయం వరకు పండ్ల హుస్సేన్ స్వామి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ గురు స్వాములు సురేందర్ గురు స్వామి,వెంకట్ నారాయణ గురు స్వామి,భూతం గిరి గురు స్వామి నగర సంకీర్తన భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్నినిర్వహించారు.స్వామి వారిని ఊరేగింపుగా మాలధారులు భక్తి,భజ నల తో,నగర సంకీర్తన గావించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారికి మహిళలు నీళ్లు ఆరబోసి, మంగళహారతులు పట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో మూడు గంటల పాటు నగర సంకీర్తనకొనసాగింది.కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప భజనలు చేశారు.కార్యక్రమంలో గురు స్వాములు,బత్తిని శీను గురుస్వామి,ఇంటిమల్ల రవి గురు స్వామి,మంజునాథ శీను



గురుస్వామి,ఆవుల రామకృష్ణ గురుస్వామి,అయితగాని కృష్ణ గురుస్వామి,పిట్టల గురవయ్య గురుస్వామి,కర్నే శీను గురుస్వామి,సంపంగి నరసింహారావు స్వామి,ఆవుల హరికృష్ణ స్వామి,సుధాకర్ స్వామి,ఆకుల గిరి స్వామి బెల్లంకొండ అమర్ స్వామి,బెల్లంకొండ రమేష్ స్వామి,బత్తిని సత్యనారాయణ,పేరబోయిన అశోక్ స్వామి,పట్టణ అయ్యప్ప మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలకు అదుపు లేదు రైతుకు మద్దతు ధర లేదు.

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 16,*

దేశంలో, రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేదు రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరకల్పించడం లేదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజలు అల్లాడుతుంటే అధికార, ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ కాలయాపన చేస్తూ ప్రజల సమస్యలను పక్కన పెట్టారన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులను దళారులు, మిల్లర్లు మోసం చేస్తున్నారని అన్నారు., రైతులు ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటూ ఒకవైపు చెపుతూనే మరొకవైపు అనేక సాకులు చూపుతూ ఇప్పటి వరకు ఒక్క ధాన్యపు గింజ కూడా డివిజన్



లోని అన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా కొనుగోలు చేయలేదన్నారు అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. . కమ్యూనిస్టులతోనే మెరుగైన సమాజం సాధ్యమవుతుంద న్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ,జడ శ్రీను, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య,మామిడి నరసయ్య, ఎస్.కె ముస్తఫా, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర బోనస్ పొందండి

*నేరేడుచర్ల, నవంబర్ 16(ప్రభాతవార్త)*

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలనిజిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చెక్ పోస్ట్ వద్ద టోకెన్ల పంపిణీ, సమగ్ర సర్వేను, అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం నిర్దేశించిన మాణ్యాతా ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకొని రావాలని సూచించారు,రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రవేటు వ్యక్తుల ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఆరబోసుకోవడానికి అవకాశం ఇవ్వవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లుకు పంపించాలన్నారు. ధాన్యంతో వచ్చే ట్రాక్టర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టోకెన్లను వెంటనే మంజూరు



చేయాలన్నారు. రైతులు కూడ రైస్ మిల్లుల వద్ద ఇబ్బందులు పడకుండా టోకెన్లు తీసుకోని కేటాయించిన రైస్ మిల్లుకు వెళ్లిదిగుమతి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో తాహసీల్దార్ సురగి సైదులు, మండల వ్యవసాయ అధికారి జావిద్, జిల్లా సహకార సంఘం ఆడిటర్ నారాయణ శర్మ, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమీషర్ యడవల్లిఅశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, నాయకులు బెల్లంకొండ నర్సింహారావు, పాండునాయక్, కిరణ్, సోమయ్య, సహకార సంఘం, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేణుగోపాలస్వామి సన్నిధిన ఘనంగా కార్తీక మాసోత్సవములు

*మేళ్లచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*

మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్స వాలు అత్యంత ఘనంగా జరిగాయి. కార్తీక దీపారాధనలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రవ ాలు కన్నుల పండువగా జరిగ ాయి. ్లో బొర్రా రాజగో పాలం, జోష్యుల శ్రీరామచ ంద్రవ ూర్తి,స్వర్ణయాజి వెంకటన ారాయణ, వామదేవ శివాచార్యత ోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలి

*మేళ్లచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు, రామాపురం గ్రామాల్లో శనివారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి. రాజకీయ, కుల వివరాలు నమోదు చేసే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలను తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. కుటుంబ సర్వే కార్యక్రమాల్లో ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్య కమాల్లో సూపర్‌లీవైజర్ హబీబున్నీసా, కార్యదర్శులు కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్‌తోపాటు సర్వే సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

# విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి

*నేరేడుచర్ల నవంబర్ 16 (ప్రభాతవార్త)*

విద్యార్థిని విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని సివిల్ సర్వీసెస్ టాపర్ పి.ధీరజ్ రెడ్డి సూచించారు, ఆయన శనివారం నేరేడు చర్ల లోని ప్రగతి విద్యా లయ ంలో విదా ్యర్థులకు ఏకాగ్రత పెంచుట భవి ష్యత్తులో అభ్యసి ంచాల్సి న కోర ్సులు తదితర అంశాలపై నిర్వహించిన సెమినార్ లో ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడానికి విద్యార్థులు పట్టుదలతో కృషి చేసినప్పుడే ఉన్నత శిఖరాలను అందుకోగలుగుతారని పేర్కొన్నారు, సమాజ సేవ పై ఉన్న మక్కువతోనే తాను సివిల్స్ సర్వీసెస్ ఎంచుకున్నట్లు పేర్కొన్నారు, ఈ సెమినార్ లో ప్రగతి విద్యాలయం డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వములు, ఆకాశ దీపోత్స వం, దీప ప్రార్ధనలు, పంచామృత అభిషేకములు, హారతులు,దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్ట రాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసుదేవాచార్యులుపెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద

*నేరేడుచర్ల నవంబర్ 16( ప్రభాతవార్త)*

నేరేడు చర్ల మండలం కల్లూరు గ్రామంలో అయ్యప్ప మా లధరించిన స్వాములకు కార్తీక మాసం శనివారం హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన ఎ ార్టీఇంచార్జ్ సరి కొప్పు లనాగేశ్వ రరావు అన్న ప్రసాదవిత రణనిర్వహి ించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినే త పవన్ కళ్యాణ్ కార్తీక మాస సమయంలో చతుర్మాస దీక్ష పాటిసా ్తరు,కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు, కార్తీకమాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ ఈ నలబై ఒక్క రోజుల దీక్ష చేపడతారని అన్నారు, ఈ కార్యక్రమంలో అంజి,కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అ నంతు నాగరాజు బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



# వైభవంగా శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామి బోనాల వేడుకలు

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం బోనాల మహోత్సవ వేడుకలను భారీ ఊరేగింపుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాగా అంతకు ముందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన బోనాల వేడుకల్లో పోతరాజుల విన్యాసాలు, మహిళా కళాకారులు వినూత్న రీతిలో నిర్వహించిన నృత్యాలు, డోలు, డప్పు విన్యాసాలు, శివసత్తుల శిగాలతో స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి పట్టణంలోని జాతీయ రహదారి వెంట భారీ ర్యాలీతో వలిగొండ రోడ్డు చౌరస్తాలో మీదుగా కాటమయ్య ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య, గౌరవ సలహాదారులు తోర్పునూరి మల్లేశం, చెవ్వగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, బత్తుల విప్లవ్‌కుమార్, తోర్పునూరి బాబు, ఉప్పాగుల రమేష్‌గౌడ్, ఊడుగు మల్లేశం, ఒరగంటి మహేందర్, రాజపేట అశోక్, బొడిగె బాలక్రిష్ణ, వర్కాల పాండు,



తోర్పునూరి శ్రీనివాస్, చెర్కు సత్యనారాయణ, మామిడి రాములు, వర్కాల రవి, బొంగు రమేష్, బొంగు జంగయ్యగౌడ్, ఊడుగు ఇస్తారి, పాలకుర్ల స్వామి, కాసుల వెంకటేశం, మారుపాకల సైదులు, మునుకుంట్ల ఎల్లయ్య, వర్కాల ఇస్తారి, మొగుదాల రమేష్, కొండ సైదులు, ఊడుగు సతీస్, వెంకటేశం, చింతకింది రాములు, మొగుదాల రాములు, మునకుంట్ల జంగయ్య, ఉప్పాగుల నాగరాజు, సందగళ్ల కిరణ్, మారుపాకల కార్తీక్, వర్కాల రవి, ఉప్పాగుల శ్రీశైలం, వర్కాల పాండు, శ్రీనివాస్‌గౌడ్, ఇస్తారి, పాలకుర్ల స్వామి, దశరథ, మారపాకల సైదులు, కాసుల వెంకటేశం తదితరులున్నారు.




# ఎంఆర్ షాదీఖానాను అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ఎంఆర్ షాదీఖానాను అన్ని వసతులతో మరింత అభివృద్ధి చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎంఆర్ షాదీఖానాను సందరి ్శంచి పరిశీలించారు. అవసరమైన మౌళిక వసతులను మైనార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా షాదీఖానా చైర్మన్‌గా ఎన్నికైన మహ్మద్ కరీంను, కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి ్డ రాజు, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, డైరెక్టర్లు ఖమ్రోద్దిన్, జహీర్, సారూఖ్, అబ్బాసీబేగం, నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, హన్నుబాయి, మహ్మద్ ఎజాస్, ఎండి.ఖలీల్, పిల్లలమర్రి శ్రీనివాసులు, తడక కిరణ్, ఊడుగు వెంకటేశం, ఆవుల ఏసు, కానుగు శేఖర్, చామకూర రాజయ్య తదితరులున్నారు

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మున్సిపల్ అధ్యక్షునిగా బొబ్బిళ్ల రాజేందర్

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా బొబ్బిళ్ల రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు జారీ అయిన నియామక పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా రాజేందర్ అందుకున్నారు. జితేందర్, కార్యదర్శి నరసింహా, రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ు దేవేందర్, నర్సింహా, రమేష్, చెరుకు లింగస్వామిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

# జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా విలేకరులను సన్మానించిన సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు

*మాడుగులపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*



:నవంబర్ 16 జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని తన ఆఫీస్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పత్రిక రంగంలో ఎలాంటి జీతాలు లేకున్నా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పత్రికా విలేకరులు సీనియర్ రిపోర్టర్ షేక్ హమీద్, టీవి ఫైవ్ రిపోర్టర్ భాస్కర్, బొంగారాల మట్టయ్య, చిట్యాల సురేందర్, కందుకూరి సుదర్శన్, మంద లక్ష్మణ్,రంగా శ్రీనులను శనివారం ప్రముఖ సామాజిక వేత్త, ఏరియా ఆసుపత్రి రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ జాడి రాజు ఘనంగా సన్మానించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు.

# జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా చిరు సన్మానం

*మాడుగులపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :*

నవంబర్ 16 జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా, మిర్యాలగూడ పట్టణంలోని తన ఆఫీస్ లో గత కొన్ని సంవత్సరాలుగా, పత్రిక రంగంలో ఎలాంటి జీతాలు లేకున్నా, ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే, వార్త విలేకరి చిట్యాల సురేందర్‌ను ప్రముఖ సామాజిక వేత్త, ఏరియా ఆసుపత్రి రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ జాడి రాజు అంబేద్కర్ జీవిత పుస్తకాన్ని అందించి పెన్ను, పెన్సిల్స్, నోట్ పుస్తకాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో చేస్తున్న సేవలకు గాను చిరు సన్మానం చేసినట్లు తెలిపారు.



# సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల నవంబర్ 16 (ప్రభాతవార్త)*

ఈనెల 29 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు. శనివారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంల అరిబండి ఓంకార్ భవన్ లో జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 29న సూర్యాపేటలో జరిగేభారీ బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు, రైతులు రైతు కూలీలు కార్మికులు కర్షకులు మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు గ్రామ శాఖ కార్యదర్శి అల్వాల శ్రీధర్ పాలకూరి రాములమ్మ అరి బండి ప్రసాద్ రావు ఎల్లబోయిన గంగమ్మ చావ సీతారాములు పగిడి వీరయ్య పెండెం సైదులు కుక్కల రామారావు సిరికొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కొయ్యలగూడెంలో దివీస్ ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని జెడ్పీ, ప్రాథమిక ప్రాఠశాలల్లో శనివారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని పంచాయతీ కార్యదర్శి జలందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు చెందిన 493 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ డా॥జయంత్ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.దుర్గయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

# బిల్లులు బకాయితో ఇబ్బంది పడుతున్న రైతులు

*రాజపేట, నవంబర్ 16 ప్రభాతవార్త*



మదర్ డైరీ పరిధిలోని వాటి రైతులకు బకాయి మూడు బిల్లులు వెంటనే చెల్లించాలని రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పాడి రైతులతో కలిసి విలేకరులకు వివరాలు చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి పాలు విక్రయించిన బిల్లులు ఇవ్వాల్సి ఉండగా మూడు బిల్లులు చెల్లించకపోవడంతో పెట్టుబడి లేక, అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. దాన రేట్లు పెంచడం, పాల ధర తగ్గించడం చేసిన మదర్ డైరీ యాజమాన్యం రైతును మరింత ఇబ్బంది పెట్టేలా పాల సేకరణ బిల్లులు ఇవ్వకపోవడం న్యాయం కాదన్నారు. యాజమాన్యం తీరు చూస్తుంటే ఇతర డైరీలలో రైతులు పాలు పోసుకోవాలనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుల శ్రేయస్సుకోసం ప్రతిరోజు ఆలోచిస్తామని చెప్పిన మదర్ డైరీ పాలకవర్గం రైతులు ప్రతిరోజు ఇబ్బందిపడేలా, ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలు అయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే బకాయి బిల్లులు చెల్లించాలని, పాల సేకరణ ధర పెంచాలని, దాన రేట్లు తగ్గించాలని లేనిపక్షంలో పాల సేకరణ కేంద్రాల వద్ద నిరసనలతో రైతుల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*

అయ్యప్ప మాలాదారణ చేసిన భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప సని ్నదానంలో శనివారం ఏర్పాటు చేసిన మాలాదారణ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు తదితరులున్నారు.



# భవిష్యత్తు తరాలకు ఆస్తుల కంటే ఆరోగ్య భావాన్ని పెంపొందించాలి : ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి, అరికెపూడి

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*

భవిష్యత్తు తరాల పిల్లలకు ఆస్తుల కంటే ముందు ఆరోగ్యం అనే భాగ్యాన్ని అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు అన్నారు. మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని హరిత పారిశ్రామిక పార్కులో నూతనంగా మొక్కజొన్న పొట్టుతో బ్యాగులను తయారు చేసే రమణీ బయో కాంపోస్టికా పరిశ్రమను వారు టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జంగ్గారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిలాంటి భూమిని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, నిత్యం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ మూలంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని, వాటిని నుంచి మానవులను దూరం చేసేందుకు ఈ బ్యాగులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడిన తర్వాత పడవేస్తే భూమిలో కరిగేందుకు ఎనిమిదేళ్ల పడుతుందని, దీంతో పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్‌కు బదులు మొక్కజొన్న పొట్టుతో తయారు అయ్యే బయో డిగ్రేడబుల్ సంచులు భూమిలో 90 రోజుల్లోనే కరిగిపోతాయన్నారు. దీంతో పర్యావరణ పరిరక్షణకు సాధ్యమౌతుందన్నారు. ప్రజల ఆరోగ్యం సైతం కాపాడుకునే వారం అవుతామన్నారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి తమ వంతు సహాయం చేసేందుకు బయో డిగ్రేడబుల సంచుల పరిశ్రమ నిర్వాహకులు ముందుకు సాగాలన్నారు. ఇదే లక్ష్యంతో ముందుకు వచ్చి మల్కాపురంలో పరిశ్రమను ఏర్పాటు చేసిన రమణీ డా॥ప్రసాద్ దంపతులను వారు అభినందించారు. టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ ఊబిలో కూరుకుపోతున్నారని, మన చేజేతులా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ హితం కోసం నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు తాము నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.సుధీర్‌రెడ్డి, కోవి జాతీయ అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, విజేత సూపర్‌మార్కెట్ ఎండి. జగన్మోహన్‌రావు, డిఆర్‌డిఎ శాస్త్రవేత్తలు వీరబ్రహ్మంతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నందున పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పురపాలిక, ప్రజారోగ్యం, జాతీయ రహదారుల శాఖల అధికారులతో అయాశాఖల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గత పాలకుల హయంలో పట్టణాభివృద్ధి కుంటుపడిందని, వారి నిర్లక్ష్యంతో పట్టణంలోని పలు వార్డులతో పాటు శివారు వార్డుల్లోఅంతర్గత మురుగునీటి సరఫరా వ్యవస్థ, మురుగు కాలువలు, రహదారుల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మతుల పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిఅయా పనులను సకాలంలో పూర్తి చేయలేకపోయారన్నారు. అయాశాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పనుల పురోగతిని తెలుసుకొనిఅసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయడంతో పాటు లైటింగ్ ఏర్పాట్ల పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అనంతరం పలు వార్డులనుసందర్శించి స్థానిక సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహశీల్దార్ హరిబాబు, సంబంధితశాఖల అదికారులు,,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# దివిస్ లేబోరేటరీ గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయం.

## ఎమ్మెల్యే కుంభం.అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ నవంబర్ 16 ప్రభాత వార్త :*

మండలంలోని గోకారం గ్రామంలో దివిస్ లేబరేటరి సౌజన్యంతో 29,76,006 రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిస్ యాజమాన్యం గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు,గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయమని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జగన్నాథ రావు స్పెషల్ ఆఫీసర్ మహేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ దివిస్ అధికారులు సాయి కృష్ణ, గోపి మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహ పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న కార్తీక సందడి

## సామూహిక వ్రత పూజల్లో పాల్గొన్న 790 జంటలు..

## యాదాద్రి లో భక్తులతో కిటకి

*భువనగిరి,నవంబర్ 16 ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో కార్తీక మాసం శనివారం రోజు భక్తుల సందడి నెలకొంది. ఆరు బ్యాచులుగా వ్రత పూజలు కొనసాగుతుండగా శనివారం ఒకరోజు మాత్రమే 790 మంది జంటలు వ్రతాలు జరుపుకున్నారు. దీంతో ఆలయానికి 6 లక్షల 32 వేల రూపాయలు ఆదాయం చేకూరింది. వివిధ కైంకార్యాల ద్వారా 48, 60, 130 రూపాయలు శనివారం ఆలయానికి ఆదాయం చేకూరగా 1400 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. విఐపి దర్శనానికి గంట సమయం పట్టగా, సర్వదర్శనానికి రెండు గంటలలో సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు సిబ్బంది ఈవో పర్యవేక్షణలో తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈనెల 2వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కాగా నిత్యం భక్తులతో యాదగిరిగుట్ట క్షేత్రం కళకళలాడుతోంది. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు సుమారు 500 నుంచి 800 వరకు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులనునెరవేర్చుకుంటున్నారు . ఆలయ ప్రాంగణాలు. స్వామివారి ప్రసాద విక్రయసాల. స్వామివారి కల్యాణ కట్ట .స్వామివారి విష్ణు పుష్కరిణి . సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు. భక్తులతో కిక్కిరిసిపోయాయి...



# విద్యార్థులకు షూస్ పంపిణీ

*: బీబీనగర్ నవంబర్ 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొండమడుగు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ కూతురు సుర్వి ఐశ్వర్య



తాను ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ జి ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. విద్యార్థులకు షు పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ సుర్వి వైష్ణవి తోపాటు ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీధర్ రావు, బాలరాజు, హరి ప్రసాద్, శోభారాణి, రాజేశ్వరి, కవిత, అనిత, విజయలక్ష్మి పాల్గొన్నారు

# పడవ ప్రమాదం నుండి కుటుంబాన్ని కాపాడిన యువకులకు సన్మానం:

*బీబీనగర్ నవంబర్ 16 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఇటీవల పడవపై చెరువులో విహారానికి వెళ్లి ప్రమాదానికి గురైన ఒకే కుటుంబానికి చెందిన 12 మందిని పట్టణానికి చెందిన యువకులు కాపాడిన విషయం తెలిసిందే. బీబీనగర్ పట్టణానికి చెందిన అస్లాం బాసిత్, మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, వాజిద్ లు ఈనెల 10న బీబీనగర్ చెరువులో ఒకే కుటుంబానికి చెందిన 12 మందిని ప్రమాదం నుండి కాపాడారు. ప్రమాదం నుండి కుటుంబాన్ని కాపాడిన యువకులకు శనివారం పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారగోని మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫరీద్, జమీల్, అహ్మద్, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయ సేవ అధికార సంస్థలో ఉద్యోగ అవకాశాలు

*భువనగిరి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :*

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలో ఉద్యోగాల నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1)స్టేనో / టైపిస్ట్ ఉద్యోగానికి డిగ్రీ తో పాటు షార్ట్ హ్యాండ్ (హయ్యర్ ) నిమిషానికి 120 పదాల స్పీడ్ ఉండాలి, ఇంగ్లీష్ టైపురైటింగ్ (హయ్యర్) నిమిషానికి 45 పదాల స్పీడ్ వచ్చి ఉండాలి. 2) రికార్డు అసిస్టెంట్ విద్యార్హతలు :10 వతరగతి ఉత్తీర్ణత పొందిన అర్హులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ జారి చేశారు. చివరి తేదీ ఈనెల 27 రోజున సాయంత్రం 5:00 లోపు రిజిస్టర్ పోస్ట్ /కొరియర్ ద్వారా చైర్ పర్సన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ పూర్తి వివరాలకోసం కోసం https://yadadri.dcourts.gov.in/ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేఅడ్డగూడూరు,

*నవంబర్ 16, ప్రభాత వార్త:*

మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన గోలాపురం ఉపేంద్రకు సీఎం సహాయనిధి నుంచి రూ. 50 చెక్కును శనివారం పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ బాధిత కుటుంబసభ్యులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలు సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముసుకు బిక్షం రెడ్డి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్ 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు.

**పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.**

**పరీక్షా కేంద్రం అడ్రస్ ను ముందుగానే సూచుకోవాలి**

**నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రానికి రావాలి.**

**ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తెచ్చుకోవద్దు. ..**

**పరీక్ష కేంద్రాల వద్ద 163 తీవిళీళీ (144 సెక్షన్) అమలు .**




*.సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఎస్పి మాట్లాడుతూ. ఆదివారం, సోమవారం రెండు రోజులు పాటు జరిగే గ్రూప్III రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి, ఈ కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దు అని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదు అన్నారు. కాళ్లకు షూ వేసుకోవద్దు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, వాహనాలు వేగంగా నడపవద్దు అన్నారు. ముందుగా బయలుదేరి ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షా వ్రాయాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపినారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా పెట్టాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ,నవంబర్ 16 ప్రభాత వార్త:**

యువత, విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మినీ మీటింగ్ హాల్ లో గంజాయిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని, గంజాయి మీద దృష్టి పెట్టి, యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అమ్మే కేంద్రాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లా అంతట నిఘా పెట్టి, కొనే వాళ్ళు లేకుంటే అమ్మే వాళ్ళను గుర్తిస్తే నియంత్రణ చేయొచ్చు అన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని, ఎక్కువగా పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు. గంజాయి చాలా ప్రమాదకరమైనదని భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియజేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో యువకులు గంజాయికి బానిసవకుండా చూడాలన్నారు. హైరిస్క్ ప్రాంతాల్లో గట్టిగా ఉండి అవసరమైన కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ఠ చర్యలు చేపట్టాలని, జిల్లాలో గంజాయి పంట సాగు గుర్తించి ధ్వంసం చేసి కేసులను నమోదు చేయాలని పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు రోజువారి పిల్లల స్థితిగతులను పరిశీలన చేయాలని కోరారు. పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గుడుంబాపై పోలీస్, ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించి ఉక్కు పాదం మోపాలని అన్నారు.డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లడుతూ.. జిల్లా అంతటా గట్టి నిఘా ఉంచామని, జిల్లా లోని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామని, అలాగే యువతకు కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపర్నెంట్ సైదులు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

**సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త:**

గ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వహించే అధికారులు ఉదయం 7:00 గం లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు జిల్లాలో 50 పరీక్ష కేంద్రాలలో 16,543 మంది అభ్యర్థులు హాజరు కారు ఉన్నారని తెలిపారు. ఫ్లైయింగ్ స్పాడ్ 19, జాయింట్ రూట్ ఆఫీసర్స్ 10, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 54, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్ 208 , పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే అభ్యర్థులు టీజీపీఎస్సీ నిబంధనలను పాటించాలని తెలిపారు. 17వ తేదీ ఉదయం మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9:30 మధ్యాహ్నం 2:30 గంటల సమయం దాటితే అభ్యర్థుల పరీక్ష కేంద్రానికి అనుమతించరని, గేట్లు మూసివేయాలని తెలిపారు. 18వ తేదీ పరీక్షకు 8:30 నుండి పరీక్షా కేంద్రాలకి అభ్యర్థులను అనుమతిస్తారని 9:30 గంటల తదుపరి గేట్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులకు బయటకు పంపొద్దు అని తెలిపారు అభ్యర్థులు బయోమెట్రిక్ హాజరు ఇవ్వాలని సూచించారు పరీక్షా కేంద్రాల్లోని అభ్యర్థులను నిషిత పరిశీలన తదుపరి అనుమతించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

# ధరణి పైలెట్ ప్రాజెక్ట్ పరిశీలన

## ...కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిరుమలగిరి(సాగర్),16నవంబర్,ప్రభాతవార్త:**

మండలంలో చేపట్టిన ధరణి పైలెట్ ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రమణ్యం, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,స్థానిక తహసీల్దార్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేకు సంబందించి పలు అంశాలపై, అలాగే ధరఖాస్తుల ప్రస్తుత పరిస్థితిపై ఆమె పరిశీలించారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఈ సర్వేతోపాటు ,పైలెట్ ప్రాజెక్టుకు సంబందించిన అన్ని విషయాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నిర్వహించాలని ఆమె సూచించారు.తునికినూతల తండా నుండి అటవీభూమిపై వచ్చిన ధరఖాస్తుపై ఆమె తునికి నూతల తండాకు వెళ్లి భూమిని పరిశీలించారు.అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ అనిల్,ఉన్నారు.



# నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

*మునుగోడు,16నవంబర్,ప్రభాతవార్త:*

విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని, సామాజిక స్పృహతో విద్యను బోధించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి అన్నారు.శనివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యాశాఖకు చెందిన డీఈవో,ఎంఈవోలు విద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలాల వారికి ఎన్ని పాఠశాలలు ఉన్నాయి,వాటిలో విద్యార్థుల సంఖ్య,మౌలిక సదుపాయాలు ,ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకూ విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలు ,తదితర అంశాలపై చర్చించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కూడా చేపడితేనే ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెరుగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి మండలంలో 1వ తరగతి నుండి 10వ తరగతివరకు ఒకే కాంపౌండ్లో చదివేవిదంగా మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తానని ,దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను అదేశించారు. మొదటి విడతగా 30నుండి 40 ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన మౌళిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో గ్రామంలో కూలీ చేసుకునే పేదవారు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్కు పంపుతున్నారని, తమ సంపాదనలో 80 శాతం పిల్లల చదువుకు ఖర్చు చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పాటు పడాలని అధికారులను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్ల డిసిసిబి అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్రెడ్డితోపాటు వివిద మండలాల నాయకులు, డిఈవో భిక్షపతి,చండూరు,మునుగోడు ,నాంపల్లి,మర్రిగూడ ,గట్టుప్పల్ మండలాల ఎంఈవోలు,కాంప్లెక్స్ల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# నల్గొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

## ఐదుగురు విద్యార్థులు సస్పెండ్

*నల్లగొండ నవంబర్ 16 ప్రభాతవార్త*




నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.